News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :51 | ఖమ్మం | సోమవారం, ఏప్రిల్ 8, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఖమ్మంలో... బీఆర్ఎస్ ఖాళీ

## హస్తం గూటికి మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే

## సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన భద్రాచలం ఎమ్మెల్యే

## తెల్లం వెంకట్రావు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కారు పార్టీ ఖాళీ



సీకే న్యూస్ హైదరాబాద్ : బీఆర్ఎసకు చెందిన మరో ఎమ్మెల్యే ఆ పార్టీని వీడారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఆయన హస్తం గూటికి చేరారు. తెల్లం వెంకట్రావు, ఆయన అనుచరులకు కాంగ్రెస్ కండువా కప్పిన సీఎం రేవంత్‌రెడ్డి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇప్పటికే కాంగ్రెసలో చేరిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తెల్లం చేరికతో కాంగ్రెసలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య మూడుకు చేరింది. బీఆర్ఎసకు చెందిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించారు. దీంతో శాసనసభలో బీఆర్ఎస్ బలం 35కు పడిపోయింది. అలాగే, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎసకు భద్రాచలం సీటు మాత్రమే దక్కింది. ఆ స్థానం నుంచి గెలుపొందిన తెల్లం వెంకట్రావు కాంగ్రెసలో చేరడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎసకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. కాగా, మంత్రి పొంగులేటి అనుచరుడిగా పేరున్న తెల్లం వెంకట్రావు.. తొలుత ఆయనతో పాటు కాంగ్రెసలో చేరారు. అయితే, భద్రాచలం టికెట్ సిటింగ్ ఎమ్మెల్యే పోదెం వీరయ్యకే ఇస్తామని కాంగ్రెస్ అధిష్ఠానం తేల్చి చెప్పడంతో వెంకట్రావు మళ్లీ బీఆర్ఎసలో చేరి ఆ పార్టీ నుంచి టికెట్ దక్కించుకుని గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత తెల్లం వెంకట్రావు మంత్రి పొంగులేటితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలుమార్లు కలిశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే, తుక్కుగూడలో శనివారం జరిగిన కాంగ్రెస్ జనజాతర సభకు కూడా హాజరయ్యారు. చివరికి ఆదివారం అధికారికంగా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాగా, కాంగ్రెసలో చేరిన తెల్లం వెంకట్రావు శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తామని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పేర్కొన్నారు. కాంగ్రెస్ చేరిన తెల్లం తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

వివరాలు 2లో..

## జనజాతర సభ కాదు.. హామీల పాతర సభ

న్యాయ్ పేరిట నయా నాటకం: కేటీఆర్

మా ఎమ్మెల్యేను ఎలా చేర్చుకున్నారు?

కాంగ్రెస్ రీతి.. నీతి ఇదేనా?

ఫిరాయింపులపై చట్టసవరణ అన్నారు..



సీకే న్యూస్ హైదరాబాద్ : 'కాంగ్రెస్ చేపట్టింది.. జనజాతర సభ కాదు.. హామీల పాతర.. అబద్ధాల జాతర సభ' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం కాంగ్రెస్ చేపట్టిన జనజాతర సభపై ఆదివారం 'ఎక్స్' వేదికగా ఆయన విమర్శలు గుప్పించారు. నమ్మి ఓటేసిన 4 కోట్ల తెలంగాణ ప్రజలను నాలుగు నెలలుగా కాంగ్రెస్ నయవంచన చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ అసమర్థ పాలనలో సాగునీరు లేక అన్నదాతలు పంట నష్టపోతున్నారని, రుణమాఫీ లేక అప్పులపాలవుతున్నార ని, తాగునీటికి ప్రజలు తండ్లాడుతున్నారని, కాంగ్రెస్ మోసాలపై మహిళలు మండిపడుతున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల

వివరాలు 2లో..

## పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఒక్క సీటు కూడా రాదు



సీకే న్యూస్ హైదరాబాద్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఒక్క సీటు కూడా రాదని జోస్యం చెప్పారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. 17ఎంపీ స్థానాలకు గానూ 14 నుండి 15 ఎంపీ స్థానాలను కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నాలుగు నెలల క్రితం బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపామని ...

వివరాలు 2లో..

## మేం పొమ్మన్న నేతలే టీడీపీకి దిక్కవుతున్నారు

- టీడీపీకి అభ్యర్థులు దొరకడంలేదని ఎద్దేవా
- పార్టీ అభ్యర్థుల పేర్లు కూడా చంద్రబాబుకు గుర్తులేదని సెటైర్
- చంద్రబాబు సభలు అన్నీ అట్టర్ ప్లాప్ అన్న వైసీపీ నేత



సీకే న్యూస్ హైదరాబాద్ : మేం పొమ్మన్న నేతలను చంద్రబాబు రమ్మం టున్నారని, వాళ్లకు టికెట్ ఇచ్చి ఎన్నికల్లో నిలబెడుతున్నా రని వైసీపీ నేత అంబటి రాంబాబు విమర్శించారు. లావు కృష్ణదేవరాయులు, జంగా కృష్ణమూర్తి మా పార్టీ నుంచి వెళ్లి సైకిల్ ఎక్కారని గుర్తుచేశారు. టీడీపీకి అభ్యర్థులే దొరకట్లేదని ఎద్దేవా చేశారు.

వివరాలు 2లో..

## కంటోన్మెంట్ ఉపఎన్నికపై బీఆర్ఎస్ ఫోకస్




సీకే న్యూస్ హైదరాబాద్ : సికింద్రాబాద్ కంటో న్మెంట్ ఉపఎన్నికపై బీఆర్ఎస్ దృష్టి పెట్టింది. అభ్యర్థి ఎంపికపై ఆ పార్టీ చీఫ్ కేసీఆర్ సమీక్షిస్తున్నారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో జరుగుతున్న ఈ సమావేశంలో కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత కుటుం బసభ్యులు సహా పలువురు పాల్గొన్నారు.

వివరాలు 2లో..

## కేంద్రంలో అధికారంలోకి రాలేని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసేది నిజమేనా?



- మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ మీట్ ద ప్రెస్ కార్యక్రమం
- తెలంగాణలో 17 సీట్లు గెలిచినా దేశంలో కాంగ్రెస్ కు 60కి మించి స్థానాలు రావని ఎద్దేవా
- కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరగని పని అని స్పష్టీకరణ

సీకే న్యూస్ హైదరాబాద్ : మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఇవాళ మీడియా సమావేశం నిర్వహించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరగని పని అని స్పష్టం చేశారు. తెలంగాణలో 17కి 17 సీట్లు గెలిచినా

వివరాలు 2లో..

## మేం ఇవ్వబోయే పెన్షన్లు ఈ నెల నుంచే ప్రారంభం అయినట్టు భావించండి



- కృష్ణా జిల్లా పామర్రులో చంద్రబాబు ప్రజాగళం సభ
- జూన్ లో అధికారంలోకి వస్తామన్న చంద్రబాబు
- రూ.4 వేల పెన్షన్ ఇస్తామని, ఈ నెల నుంచే వర్తింపజేస్తామని వెల్లడి
- జులైలో బకాయిలతో కలిపి పెన్షన్లు ఇస్తామని హామీ

వివరాలు 2లో..

## ఏపీలో జగన్ మళ్లీ అధికారంలోకి రావడం చాలా కష్టం

- ఏపీ రాజకీయాలపై ప్రశాంత్ కిశోర్ స్పందన
- అభివృద్ధికి ఊతమిచ్చేందుకు జగన్ ఏమీ చేయలేదని వెల్లడి
- ప్రజలకు నగదు బదిలీ చేశారే తప్ప ఉద్యోగాలు కల్పించలేదని వివరణ
- జగన్ ఒక ప్రొవైడర్ గా ఉండిపోయారని వ్యాఖ్యలు



వివరాలు 2లో..

## మేం అధికారంలోకి వస్తే ఉపాధి కూలీ రూ.700 చేస్తాం..

## సీపీఐ మేనిఫెస్టో విడుదల



- రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి ఎత్తేస్తామని హామీ
- గవర్నర్ వ్యవస్థ రద్దుకు పోరాడతాం
- పార్లమెంట్ పరిధిలోకి కేంద్ర దర్యాప్తు సంస్థలు

సీకే న్యూస్ హైదరాబాద్ : పెరిగిన నిత్యావసర ఖర్చులను దృష్టిలో పెట్టుకుని తదనుగుణంగా ఉపాధి హామీ కూలీని పెంచుతామని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) హామీ ఇచ్చింది. అంతేకాదు, క్యాలెండర్ ఇయర్‌లో వర్కింగ్ డేస్ 200 వరకూ పెంచుతామని పేర్కొంది. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇందులో పలు హామీలను

వివరాలు 2లో..

# జనజాతర సభ కాదు.. హామీల పాతర సభ

- మొదటి పేజి తరువాయి

పేరిట గారడీ చేసిన రాహుల్ గాంధీ ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల ముందు న్యాయ్ పేరిట నయా నాటకానికి తెరతీశారా? అని ప్రశ్నించారు. తెలంగాణకు తీరని అన్యాయం చేసి ఇప్పుడొచ్చి న్యాయ్ అంటే నమ్మేదెవరన్నారు. 'వాళ్లకు అన్నదాతల ఆర్తనాదాలు వినిపించడం లేదా? లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినా స్పందించరా? 200 మందికిపైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నా ఆదుకోరా? చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయినా కనికరించరా? డిసెంబరు 8న చేస్తానన్న రుణమాఫీపై ఎందుకు మాట్లాడరు?' అని రాహుల్‌గాంధీపై కేటీఆర్ ప్రశ్నం వర్షం కురిపించారు. దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇంకా వెనుకబడి ఉన్నారంటే కారణం కాంగ్రెస్సేనని మండిపడ్డారు. కులగణన పేరిట కొత్త పల్లవి అందుకున్న కాంగ్రెసకు ఓట్లు రాలవని, చేతి గుర్తుకు ఓటేస్తే చేతులెత్తేయడం ఖాయమని తెలంగాణ సమాజానికి అర్థమైపోయిందన్నారు. వంద రోజుల్లోనే హామీలను బొందపెట్టిన కాంగ్రెసకు లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజల చేతిలో గుణపాఠం ఖాయమని కేటీఆర్ పేర్కొన్నారు.

### కాంగ్రెస్‌ది ద్వంద్వనీతి

ఒక పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు మరో పార్టీలోకి వెళితే.. వెంటనే వారిపై అనర్హత వేటు పడేలా చట్టసవరణ చేస్తామని చెప్పిన కాంగ్రెస్.. తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేను ఎలా చేర్చుకున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రీతి.. నీతి ఇదేనా? అని నిలదీశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెసలో చేరిన సందర్భంగా ఆ పార్టీ విధానంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీది ద్వంద్వనీతి అని ఆక్షేపించారు. బీజేపీకి, కాంగ్రెసకు తేడా ఏమిటని నిలదీశారు. పార్టీ ఫిరాయింపులపై రాహుల్‌గాంధీ ఎన్నో మాట్లాడారని, గెలిచే వరకు ఒక మాట.. గెలిచాక మరొకమాట అన్నట్లుగా కాంగ్రెస్.. సిగ్గు లేకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యేను చేర్చుకుందని కేటీఆర్ విమర్శించారు.

### మరో మోసానికి కాంగ్రెస్ సిద్ధం

అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్.. తుక్కుగూడ సభతో మరోసారి మోసం చేసేందుకు సిద్ధమైందని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్‌తోక లిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలే అయ్యాయని విమర్శించారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లో ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయకుండా.. రాష్ట్ర సంపదను దోచుకోవడంపై దృష్టిపెట్టారన్నారు. రోజుకు 18 గంటలు కష్టపడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అంటున్నారని, దోచుకోవడం కోసమే కష్టపడుతున్నారా? అని ప్రశ్నించారు. ఓవైపు పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకం అంటూనే మరోవైపు.. తమ పార్టీ ఎమ్మెల్యేను పక్కన కూర్చొబెట్టుకున్న కాంగ్రెస్ నేతల తీరును ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.

# మేం ఇవ్వబోయే పెన్షన్లు ఈ నెల నుంచే ప్రారంభం అయినట్టు భావించండి

- మొదటి పేజి తరువాయి

రూ.4 వేల పెన్షన్ ఇస్తాం. మేం ఇవ్వబోయే పెన్షన్లు ఈ నెల నుంచే ప్రారంభం అయినట్టు భావించండి. మేం జూన్ లో అధికారంలోకి వస్తే... జులైలో మూడు నెలల బకాయిలతో కలిపి పెన్షన్ అందిస్తాం... పెన్షన్ల విషయంలో శవరాజకీయాలు చేసిన వ్యక్తుల ఈ వైసీపీ నేతలు... అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు. ఈ గడ్డకు ఓ మహత్యం ఉందని, సాహితీ, సాంస్కృతిక, సినీ, రాజకీయ ప్రముఖులు ఇక్కడే పుట్టారని చంద్రబాబు వివరించారు. టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ఈ గడ్డపైనే పుట్టారు.... పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం కోసం ఎన్టీఆర్ కృషి చేశారని వివరించారు. త్రివర్ణ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య ఈ గడ్డపైనే పుట్టారు, మహా గాయకుడు ఘంటసాల ఈ గడ్డపైనే పుట్టారు, మల్లాది రామకృష్ణశాస్త్రి ఈ గడ్డపైనే పుట్టారు, వేటూరి సుందరరామ్మూర్తి ఈ గడ్డపైనే పుట్టారు, నార్ల వెంకటేశ్వరరావు, అక్కినేని నాగేశ్వరరావు ఇక్కడే పుట్టారు... జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ ఇక్కడే పుట్టారని వివరించారు.

అలాంటి తులసిమొక్కలు పుట్టిన గడ్డపై ఇప్పుడు గంజాయి మొక్కలు వచ్చాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అధికారం అంటే బూతులు... ఎవడెక్కువ బూతులు తిడితే వాడికి మంత్రి పదవి... ఎవడు దాడులు చేస్తే వాడికి ప్రమోషన్లు ఇచ్చే దారుణమైన పరిస్థితి వచ్చిందని విమర్శించారు.

"ఈ పామర్రు నుంచి ప్రమాణం చేస్తున్నా... పేదరికం లేని రాష్ట్రాన్ని చూడాలన్నది నా ఆశయం. అదే ఎన్టీఆర్ గారి సందేశం. మీ ఆశీస్సులతో అది సాధిస్తా. హైదరాబాద్ కు ఒక అవుటర్ రింగ్ రోడ్డు, ఒక నాలెడ్జ్ ఎకానమీ, ఒక ఐటీ... ఇవన్నీ తీసుకువచ్చింది తెలుగుదేశం పార్టీ. ఇవాళ కనీసం ఒక చిన్న పాచి పని కోసం, మట్టి పని కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏంటి ఈ ఖర్మ? ఎవరు కారణం?

అదే ఈ ఐదేళ్లు నేను సీఎంగా ఉండుంటే హైదరాబాద్ కు దీటుగా దేశంలోనే నెంబర్ వన్ రాజధానిగా అమరావతి ఏర్పడేది. అమరావతి అభివృద్ధి చెంది ఉంటే 10 వేల ఎకరాల భూమి ప్రభుత్వానికి ఉండేది. ప్రభుత్వం అంటే ప్రజలు... ఆ ఆస్తి ప్రజలకే చెందేది. లక్షల కోట్ల ఆదాయ వనరులు మనకు సమకూరేవి. ఆ డబ్బుతో పెన్షన్లు ఇచ్చేవాళ్లం, మనకు ఏం కావాలో వాటికి

ఆ నిధులు ఉపయోగించుకుని, మన బిడ్డల భవిష్యత్తు తీర్చిదిద్దుకునేవాళ్లం. అమరావతి రాజధానిగా ఉండుంటే కృష్ణా జిల్లాలో భూములకు విలువ వచ్చేది. ఈ ముఖ్యమంత్రి దుర్మార్గుడు వచ్చి తీరని ద్రోహం చేశాడు. ప్రతిసారి సామాజిక న్యాయం గురించి మాట్లాడుతుంటాడు... మేం తీసుకువచ్చిన అనేక పథకాలు రద్దు చేశాడు. ఎంత అహంకారి అంటే... ఎస్సీలకు విదేశీ విద్యకు అంబేద్కర్ పేరుపెడితే, అంబేద్కర్ పేరు తీసేసి జగన్ తన పేరు పెట్టుకున్నాడు. జగన్ మోహన్ రెడ్డి అంబేద్కర్ కంటే గొప్పవాడా? ఒక్క ఎస్సీ విద్యార్థికైనా విదేశీ విద్య పథకం అందించాడా? జగన్ ఒక దళిత ద్రోహి. మళ్లీ దళితులను ఆదుకోవాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిందే.

# మేం పొమ్మన్న నేతలే టీడీపీకి దిక్కవుతున్నారు

- మొదటి పేజి తరువాయి

చంద్రబాబు, పవన్ లపై తాను విమర్శలు చేశానే తప్ప ఏనాడు వారిని తిట్టలేదని చెప్పారు. అయితే, చంద్రబాబు మాత్రం దిగజారి మాట్లాడుతున్నారని అంబటి మండిపడ్డారు. ఈమేరకు ఆదివారం మంత్రి అంబటి మీడియాతో మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఎన్నికల ప్రచారంలో టీడీపీకి అన్నిచోట్లా తిరస్కారమే ఎదురవుతోందని చెప్పారు. చిన్న చిన్న సందుల్లో టీడీపీ మీటింగ్ లు పెట్టినా సరే జనం రావడమేలేదని అన్నారు. చంద్రబాబు ప్రచార సభలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయని ఎద్దేవా చేశారు. సీఎం జగన్ ను విమర్శించే నైతిక అర్హత చంద్రబాబుకు లేదన్నారు. చంద్రబాబుకు సిగ్గు, శరం లేదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన పార్టీ అభ్యర్థుల పేర్లు కూడా చంద్రబాబుకు గుర్తులేవని అంబటి ఆరోపించారు. కన్నా లక్ష్మీనారాయణ వంటి టీడీపీ నేతలే చంద్రబాబును తిడుతున్నారని గుర్తుచేశారు.

### 175 స్థానాల్లో వైసీపీ జెండా ఎగురుతుంది..

రాష్ట్రంలోని 175 స్థానాల్లో వైసీపీ జెండా ఎగురుతుందని, జగన్ మళ్లీ సీఎం అవుతారని అంబటి రాంబాబు జోస్యం చెప్పారు. సర్వేలు కూడా ఇదే విషయం వెల్లడించాయని గుర్తుచేశారు. ఓటమి ఖాయమని తేలిపోవడంతో చంద్రబాబు ఫ్రస్టేషన్ కు గురవుతున్నారని చెప్పారు. చంద్రబాబుతో పాటు పవన్ కల్యాణ్ కూడా ఓడిపోతారని అన్నారు. రెండు రోజులు ప్రచారం చేసి ఐదు రోజులు పడకేసే పవన్ కు రాజకీయాలు ఎందుకని అంబటి ప్రశ్నించారు.

### తనపై చేస్తున్న ఆరోపణలపై..

ఈ సందర్భంగా తనపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై అంబటి స్పందించారు.

డబ్బుల కోసం రాజకీయాలు చేయాల్సిన అవసరం తనకు లేదన్నారు. పోలవరం ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకున్న చంద్రబాబు నాపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నాడని మండిపడ్డారు. సంక్రాంతి పండుగకు సంతోషంతో డ్యాన్స్ చేయడాన్ని కూడా ప్రతిపక్ష నేతలు తప్పుబడుతున్నారని విమర్శించారు. రోజుకు ఒక పార్టీతో డ్యాన్స్ చేసే చంద్రబాబు లాగా తాను పొలిటికల్ డ్యాన్సర్ ను కాదని అంబటి సెటైర్ వేశారు.

# ఎమ్మెల్సీ చుట్టూ బిగుస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఉచ్చు!

తెలంగాణలో సంచలనమైన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రోజుకో కొత్త విషయం బయటపడుతూ సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటి వరకు పోలీసుల చుట్టూ తిరిగిన ఈ కేసు తాజాగా రాజకీయ నాయకులవైపు మళ్లింది. ఈ కేసులో త్వరలోనే ఓ ఎమ్మెల్సీకి నోటీసులు ఇచ్చేందుకు దర్యాప్తు అధికారులు రెడీ అవుతున్నట్టు తెలిసింది. ఇప్పటికే ఈ కేసులో అరెస్ట్ అయిన మాజీ అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న విచారణలో హైదరాబాద్‌కు చెందిన ఓ ఎమ్మెల్సీ పేరు వెల్లడించినట్టు సమాచారం. ఫోన్ ట్యాపింగ్‌కు అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాన్ని దిగుమతి చేసుకునేందుకు ఆ ఎమ్మెల్సీ నిధులు సమకూర్చినట్టు నిర్ధారించిన పోలీసులు నేడో, రేపో ఆయనకు నోటీసులు ఇవ్వబోతున్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఆయనను విచారిస్తే మరికొందరి రాజకీయ నాయకుల పేర్లు కూడా బయటకు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ (ఓఎస్డీ) రాధాకిషన్‌రావు మూడోరోజు పోలీసు కస్టడీ శనివారంతో ముగిసింది. మరో నాలుగు రోజుల కస్టడీ మిగిలి ఉంది. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఆయన నుంచి మరింత సమాచారం రాబట్టేందుకు దర్యాప్తు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

## మరోసారి చంద్రబాబు, పవన్ ఉమ్మడి ప్రచారం... ఎప్పటి నుంచి అంటే...!

ఏపీలో మే 13న ఎన్నికలు జరగనుండగా, ప్రధాన పార్టీలన్నీ ప్రచార జోరు కొనసాగిస్తున్నాయి. ఓవైపు సీఎం జగన్, మరోవైపు చంద్రబాబు ప్రచారంలో ముందుకెళుతున్నారు. నేడు జనసేనాని పవన్ కల్యాణ్ కూడా అనకాపల్లి సభ ద్వారా మళ్లీ ప్రచార బరిలోకి దిగనున్నారు. ఏపీలో పొత్తు నేపథ్యంలో, మరోసారి ఉమ్మడిగా ప్రచారం చేయాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ నిర్ణయించారు. వీరిద్దరూ ఉభయ గోదావరి జిల్లాల్లో కలిసి ప్రచారంలో పాల్గొననున్నారు. ప్రజాగళం మూడో విడతలో భాగంగా... చంద్రబాబు, పవన్ ఏప్రిల్ 10, 11 తేదీల్లో కలిసి ప్రచారం చేయనున్నారు. ఈ నెల 10న తణుకు, నిడదవోలులో జరిగే సభల్లో పాల్గొంటారు. ఈ నెల 11న పి.గన్నవరం, అమలాపురంలో ఉమ్మడిగా ప్రచారం చేస్తారు.

## ఏపీలో జగన్ మళ్లీ అధికారంలోకి రావడం చాలా కష్టం

మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఏపీ రాజకీయాలపై మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో జగన్ మళ్లీ అధికారంలోకి రావడం చాలా కష్టమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి ఊతమిచ్చే ఒక్క పని కూడా జగన్ చేపట్టలేకపోయారని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. జగన్ ఒక ప్రొవైడర్ గానే ఉండిపోయారని, చక్రవర్తుల మాదిరిగా తాయిలాలతోనే జగన్ సరిపెట్టారని ప్రశాంత్ కిశోర్ వివరించారు. ప్రజలకు నగదు బదిలీ చేశారే తప్ప, ఉద్యోగాలు కల్పించలేదని అన్నారు. ఛత్తీస్ గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ భఘేల్ తరహాలోనే జగన్ కూడా పరిపాలన సాగించారని తెలిపారు.

## కంటోన్మెంట్ ఉపఎన్నికపై బీఆర్ఎస్ ఫోకస్

- మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ తమ అభ్యర్థిగా శ్రీగణేశ్ పేరును ప్రకటించిన నేపథ్యంలో బలమైన అభ్యర్థి కోసం కేసీఆర్ వేట కొనసాగిస్తున్నారు. దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత కుటుంబ సభ్యుల్లో ఒకరైన.. ఆమె చెల్లి నివేదిత కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో పోటీచేయడానికి సుముఖత వ్యక్తం చేస్తుంది. దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత మృతితో ఇక్కడ బైపోల్ అనివార్యమైంది. మే 13న పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## మేం అధికారంలోకి వస్తే ఉపాధి కూలీ రూ.700 చేస్తాం.. సీపీఐ మేనిఫెస్టో విడుదల

టీడీపీ అధినేత చంద్రబాబు కృష్ణా జిల్లా పామర్రులో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... జగన్ 27 పథకాలు రద్దు చేసి సంక్షేమం అంటున్నారు... రోడ్ల మీద గుంతలు పూడ్చలేరు కానీ, 3 రాజధానులు కడతారంట... మేం అధికారంలోకి వస్తే గుప్పించింది. ఈ సందర్భంగా పార్టీ ప్రధాన కార్యదర్శి డి.రాజా మాట్లాడుతూ.. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం కల్పించడంతో అందరికీ సమ న్యాయం దక్కేందుకు, సెక్యులరిజం, ఫెడరలిజం సిద్ధాంతాలను ప్రమోట్ చేసేందుకు తమ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈడీ, సీబీఐ తదితర కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయకుండా వాటిని పార్లమెంటు పరిధిలోకి తెస్తామని చెప్పారు. రిజర్వేషన్లపై ప్రస్తుతం ఉన్న 50 శాతం పరిమితిని కూడా ఎత్తేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాలలో కేంద్ర జోక్యాన్ని అడ్డుకుని సమాఖ్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని మరింత ఉధృతంగా పోరాడతామని రాజా చెప్పారు. నూతన పౌరసత్వ బిల్లుతో పాటు ఎన్డీయే సర్కారు తీసుకొచ్చిన అగ్నివీర్ వ్యవస్థను రద్దు చేస్తామని, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధిస్తామని మేనిఫెస్టోలో సీపీఐ హామీ ఇచ్చింది.

## ఖమ్మంలో... బీఆర్ఎస్ ఖాళీ

- మొదటి పేజి తరువాయి

**కాంగ్రెసలో చేరిన బీఆర్ఎస్ నేతలు..**

కామారెడ్డిజిల్లా బీబీపేట్ మండలానికి చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కాంగ్రెసలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి సమక్షంలో వారంతా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం గాంధీభవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేశ్ శెట్కార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఒక్క సీటు కూడా రాదు

- మొదటి పేజి తరువాయి

కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వాన్ని పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని చెప్పారు. సూర్యాపేటలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థిని మూడు లక్షల నుంచి ఐదు లక్షల భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పదేళ్లు తెలంగాణను పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. మూడు నెలలు అధికారంలోకి వచ్చి మూడు నెలల్లోనే ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ సగం నెరవేర్చిందని చెప్పారు, కేసీఆర్ పై కేసులు ఎక్కడో మీద పడతాయనే ఉద్దేశంతోనే ప్రజల్ని డైవర్ట్ చేయడానికి పొలం బాట పట్టాడని ఆరోపించారు కోమటిరెడ్డి. రైతులు కరువు మూలంగా అప్పుల పాలై ఎవరు చనిపోలేదన్నారు మంత్రి కోమటిరెడ్డి, ఎవరైనా చనిపోయింటే వారిని ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పంటలు ఎండిపోయిన మాట వాస్తవమే దానికి రైతులకు తగిన నష్టపరిహారం చెల్లిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పార్టీ శవరాజకీయాలు చేస్తూ రైతుల జీవితాలతో ఆడుకోవద్దని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అన్యాయాలపై విచారణ చేపట్టి వారిని జైలుకు పంపడం ఖాయమని మంత్రి చెప్పుకొచ్చారు.

## కేంద్రంలో అధికారంలోకి రాలేని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసేది నిజమేనా?

- మొదటి పేజి తరువాయి

దేశంలో కాంగ్రెస్ గెలిచే ఎంపీ స్థానాల సంఖ్య 60 కూడా దాటదని ఎద్దేవా చేశారు. కేంద్రంలో అధికారంలోకి రాలేని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఎలా అమలు చేస్తుందని ఈటల ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ హామీలు గుప్పిస్తోందని విమర్శించారు. అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అన్నారు... ఆ హామీ ఏమైంది? మహిళలకు రూ.2,500 ఇస్తామన్నారు... ఆ హామీ ఏమైంది? రూ.2 వేల పెన్షన్ ను రూ.4 వేలు చేస్తామన్నారు... ఆ హామీ ఏమైంది? అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే, గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని తప్పించుకోవాలని చూస్తారా? అంటూ రేవంత్ సర్కారుపై ఈటల ధ్వజమెత్తారు.

# అడుగడుగునా పూల వర్షం...

- రంగు రంగుల ముగ్గులతో ఇంటింటా స్వాగతం...
- వీధి వీధినా గజ మాలలతో సత్కారం...
- ఆప్యాయతల మధ్య ఎన్నికల ప్రచారం నిర్వహించిన భూమన కరుణాకర రెడ్డి...
- తిరుపతి ప్రజల ఆదరాభిమానాలతో తడసి ముద్దయిన భూమన...
- భూమన కరుణాకర రెడ్డి వెంటే వైఎస్సార్ సీపీ పార్లమెంట్ అభ్యర్థి గురుమూర్తి, నగర మేయర్ శిరీష...



సీ కే న్యూస్ తిరుపతిలో ఆదివారం ఉదయం స్థానిక 23,29 డివిజన్ల పరిధిలో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి... ప్రజల ఆదరాభిమానాలతో తడసి ముద్దయ్యారు.
అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ, అభిమానాన్ని చాటారు. ఇంటి ముంగిట రంగుల ముగ్గులేసి, స్వాగతించారు.గడప గడపకూ గుమ్మడి కాయల దిష్టి తీసి, హారతులిచ్చారు. వీధి వీధిలో గజ మాలలతో సత్కరించి, బ్రహ్మరథం పట్టారు. అటు...భూమన కరుణాకర రెడ్డి అంతే ఆప్యాయంగా, ఆత్మీయంగా అందర్నీ పలకరిస్తూ, కర పత్రాలు అందజేశారు. వైఎస్సార్ సీపీ తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి గురుమూర్తి, మేయర్ శిరీష వెంట రాగా, భూమన కరుణాకర రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. జగనన్న ను మళ్లీ ముఖ్యమంత్రిని, భూమన అభినయ్ ని తిరుపతి ఎమ్మెల్యే గా గెలిపించు కోవాల్సిన అవసరాన్ని వివరిస్తూ వచ్చారు. ప్రపంచంలో మరెవ్వరూ అమలు చేయనంతగా జగనన్న పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు. జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటే రెట్టింపు స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు అవుతాయని తెలిపారు. యువకుడైన భూమన అభినయ్... డిప్యూటీ మేయర్ హోదాలోనే తిరుపతిని దేశంలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దారని చెప్పారు. ఇక ఈ ఎన్నికల్లో అంతా ఆశీర్వదించి ఎమ్మెల్యే గా గెలిపించు కుంటే.. అభివృద్ధిలో తిరుపతిని దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అభివృద్ధి కి కృషి చేస్తున్న గురుమూర్తిని ఎంపీగా గెలిపించాలని కోరారు. పార్టీ శ్రేణులు జెండాలు చేత బూని, కరపత్రాలు అందిస్తూ ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జమాతే ఇస్లామే హింద్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్ల పంపిణ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07, బూర్గంపాడు మండలం సారపాక పట్టణంలోని సాజిదా మజీద్ లో జమాతే ఇస్లామిక్ హిందూ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా ఈద్ కిట్లను ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు జమాతే ఇస్లామిక్ హింద్ వక్తలు మాట్లాడుతూ ఇస్లాం ఐదు మూలస్తంభాల లో నాలగవది. జకాత్ అనగా "శుద్ధి", తన ఆదాయాన్ని శుద్ధి చేసుకోవడం, అనగా, తన ఆదాయంలో కొంత భాగాన్ని అవసరమున్న వారికి పంచి లేదా సహాయం చేసి తన సంపదను ధార్మికం చేసుకోవడం. ప్రతి ముస్లిం తన సాంవత్సరిక ఆదాయం, ధనములో 2.5% అల్లాహ్ మార్గంలో అవసరమున్న వారికి లేదా పేదవారికి సహాయం చేయాలి, ఈధార్మిక విధానాన్ని జకాత్ అంటారు. ఈ జకాత్ ను రంజాన్ మాసంలో లెక్కగట్టి చెల్లిస్తారు అని వివరించారు. తనకున్న దానిలో కొంత మొత్తాన్ని జకాత్ రూపంలో ఐటీసీ ముస్లిం ఎంప్లాయిస్ సోదరులు మరి కొంతమంది ముస్లిం సోదరులు కలసి ఈ కార్యక్రమాన్ని చేపట్టి నిరుపేదలు కూడా పండగ ఘనంగా జరుపుకోవాలని పంపిణీ చేయడం గొప్ప విషయమని వక్తులు కొనియాడారు జమాతే ఇస్లామిక్ హిందూ ఆధ్వర్యంలో 15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం చేపట్టటం అభినందనీయమన్నారు. గతంలో కూడా వీరి సేవలు అభినందనీయమన్నారు ఇలాగే ప్రతి ఒక్కరూ పేద ప్రజల సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగవస్వాములైన ప్రతి ఒక్కరి కుటుంబం ఆయురారోగ్యాలతో వచ్చే సంవత్సరం ఈ సంవత్సరం కంటే ఎక్కువమందికి పంపిణీ చేసేలా వారి వారి ఆదాయం వనరులు పెరగాలని అభిలషించారు. కార్యక్రమంలో జమాతే ఇస్లామిక్ హిందూ సారపాక పట్టణ కమిటీ అధ్యక్షులు ఇషాక్. ప్రధాన కార్యదర్శి జహీర్ పాషా సభ్యులు షేక్ అబ్దుల్ సలీం. భాషరత్. నాగూర్ వలి సైదుద్దీన్. సిలార్. పాషా తదితరులు పాల్గొన్నారు...

# భువనగిరి పార్లమెంట్ ఎన్నికల లో అవకాశవాద రాజకీయ నాయకులను ఓడించండి





- మచ్చలేని నాయకుడు సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించండి

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 07:ఆదివారం రోజున ఆలేరు పట్టణంలోని సుభాష్ నగర్ మహాలక్ష్మి రైస్ మిల్ ప్రాంతంలో నీ కాలనీవాసులతో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి పార్లమెంట్ ఎన్నికలలో సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించాలని పిలుపు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పట్టణ కార్యదర్శి
ఎంఎ ఇక్బాల్ మాట్లాడుతూ...రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అవకాశవాద రాజకీయాలకు,
ప్రజల కోసం నికార్సుగా పోరాటాలు నిర్వహించే ఉద్యమకారునికి మధ్య పోరాటం ఉంటుందని కార్మికులు కర్షకులు పేదలు పోరాటాల ముద్దుబిడ్డ ఎండి జహంగీర్ ను భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.రాజకీయాలు అంటే కోట్లాది రూపాయల డబ్బు సంపాదించుకోవడమే లక్ష్యంగా నేటి రాజకీయ నాయకులు మారిపోయారని పదవుల కోసం పూటకో పార్టీ మారుస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఇలాంటి పరిస్థితులలో భువనగిరి పార్లమెంటుకు సీపీఎం పార్టీ 35 సంవత్సరాలుగా పేదల కోసం పార్టీ కోసం నిరంకుటిత దీక్షతో పని చేస్తున్న ఎండి జహంగీర్ ని ఎన్నికలలో అభ్యర్థిగా నిలబెట్టడం జరిగిందని ఈ ఎన్నికలలో జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ప్రజలందరూ ఓటు వేసి అత్యధిక ఓట్లతో గెలిపించి విప్లవాల ముద్దుబిడ్డను పార్లమెంటుకు పంపించాలని ఆయన ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కాసుల నరేష్ చేన్నరాజేష్ గజ్జల నరసింహులు మొగిలి పాక కృష్ణ చింతల నాగరాజు ఎర్ర రాజు దండు నాగరాజు కూరెళ్ళ రవి బిక్షపతి కంసాని రాజు మొగిలి పాక నరసింహులు ముక్క శంకర్ ఎర్ర పోచమ్మ ముక్క దీవెన ముక్క విజయ సుజాత తదితరులు పాల్గొన్నారు..

## గంగుల బాబు,గాదె సత్యం లకు సృజన జీవన సాఫల్య పురస్కారం

- సోమవారం అంద చేయడానికి సృజన సమాయత్తం.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్ : ప్రతి ఏటా ప్రముఖులకు ఉగాది పర్వదిన సందర్భాన్ని పురస్కరించుకొని సృజన సాహితీ సమాఖ్య జీవన సాఫల్య పురస్కారాలను అందిస్తున్నట్లుగానే 2023,2024సంవత్సరాలకు సత్తుపల్లికి చెందిన ప్రముఖులు గంగుల బాబు, గాదె సత్యం లకు ఇవ్వనున్నట్లు సృజన నిర్వాహకులు ప్రకటించారు. ఆదివారం సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2023 సంవత్సరానికి గాను విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రముఖ సాహితీవేత్త గంగుల బాబుకు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. తెలుగు, కన్నడ భాషలలో ప్రావీణ్యంతో పాటు శాసన లిపిపై అవగాహన కలిగిన గంగుల బాబు గోదావరి పరివాహక ప్రాంతంలో తెలుగు భాషా వికాసంపై విస్తృత పరిశోధన చేసి డాక్యుమెంట్లు తయారు చేసారని అన్నారు.2024 సంవత్సరానికి సత్తుపల్లికి చెందిన ప్రముఖులు సామాజిక,ఆధ్యాత్మిక రంగాలలో విశిష్టమైన సేవలందించిన గాదె సత్యంకు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఇరవై ఏళ్ళపాటు సహకార సంఘం అధ్యక్షులుగా రైతాంగానికి సేవలందించి, ఆధ్యాత్మిక రంగంలో సత్యసాయి సేవా సమితి ద్వారా శాశ్వత మందిర నిర్మాణానికి విశేష కృషి జరిపారని అన్నారు.వీరిద్దరి ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా వారి ఇళ్ళవద్దనే సోమవారం సాయంత్రం పురస్కారాలు అందచేసి గౌరవించనున్నట్లు సృజన నిర్వాహకులు గట్టె వాసు,రామకృష్ణ,ఆడమ్స్,నాగేశ్వరరావు,మధుసూదనరాజు తెలిపారు.





**ఇప్పటి వరకు సృజన జీవన సాఫల్య పురస్కారాలు అందుకొన్న ప్రముఖులు**

సృజన సాహితీ సమాఖ్యను స్థాపించిన తరువాత తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలువురు ప్రముఖ సాహితీ వేత్తలు,కవులు సత్తుపల్లి వేదికగా జీవన సాఫల్య పురస్కారాలు అందుకున్నారు.2010 సంవత్సరంలో తొలిసారిగా వరంగల్ పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత అంపశయ్య నవీన్ జీవన సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. ఆ తర్వాత 2017 సంవత్సరంలో హైదాబాదుకు చెందిన వేద సాహిత్యవేత్త డాక్టర్ మసన చెన్నప్ప,పోటీ పరీక్షల తెలుగు సబ్జెక్టు నిపుణులు డాక్టర్ ద్వానా శాస్త్రి స్వీకరించారు.2018 సంవత్సరంలో కాళోజీ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి విఅర్.విద్యార్థికి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ ఉప కార్యదర్శి, కవయిత్రి డాక్టర్ కేతవరపు రాజ్యశ్రీలకు సంయుక్తంగా అందచేసారు.2019 సంవత్సరంలో కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, రచయిత గులాబీల మల్లారెడ్డికి ఇచ్చారు.2020 సంవత్సరంలో పత్రికారంగ ఉప సంపాదకులు, సత్తుపల్లికి చెందిన ప్రముఖ కవి నియోగికి,2021 సంవత్సరానికి నిజామాబాదు కు చెందిన ప్రముఖ వైద్యులు,రచయిత డాక్టర్ దామెర రాములుకు పురస్కారాన్ని అందచేసారు.2022 సంవత్సరంలో ప్రముఖ కవి,శాసన మండలి సభ్యులు గోరటి వెంకన్న కు హైదరాబాదులో అందచేసారు. ఇక 2023,2024 సంవత్సరాల ఉగాది జీవన సాఫల్య పురస్కారాలను సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖులు గంగుల బాబు, గాదె సత్యంలకు సృజన సాహితీ సమాఖ్య సోమవారం అంద చేయనున్నది.

## దేశంలో మోడీ పార్లమెంటరీ ఫాసిస్టు నియంత పాలనకు చరమగీతం పాడుదాం.

**సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07,కొత్తగూడెం పట్టణంలోని భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యూ ) జిల్లా కార్యాలయంలో సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం కా..బి రాంసింగ్ అధ్యక్షతన నిర్వహించారు . జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ (ఎం–ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కా..భాస్కర్, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యూ) రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణలి పాల్గొని మాట్లాడుతూ.......

దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం పార్లమెంటరీ నియంతృత్వ ధోరణితో మతతత్వాన్ని పెంచి పోషిస్తూ ప్రజల మధ్య మత విభజన రేఖను గీస్తుందని బ్రాహ్మణీయ హిందుత్వ పాసిజాన్ని పెంచి పోషిస్తూ దళితులపై, గిరిజనులపై దాడులు జరిగిన మౌనం వహిస్తూ ప్రభుత్వ రంగాలను ప్రైవేటు కంపెనీలకు దారాదత్తంగా అప్పగించి కార్పోరేట్ శక్తులను పెంచి పోషిస్తుందని కార్మిక, రైతు చట్టాలను సవరిస్తూ లేబర్ కోడ్ ను ముందుకు తీసుకొచ్చి కార్మికులకు, రైతాంగాలను బానిసత్వం లోకి నెట్టే ప్రయత్నం చేస్తుందని ప్రజా స్వామ్యవాదులను, విప్లవ శక్తులను జైల్లో నిర్బంధించి ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూసిందని రాజకీయ పక్షాలుగా ప్రతిపక్ష హోదాలో ఉన్న పార్టీలపై ఈడీలను ప్రయోగిస్తూ ప్రతిపక్షాం లేకుండా చేయాలని చూసిందని ఇది పార్లమెంటరీ నియంతృత్వానికి దర్పణం పడుతుంది అని ఇలాంటి సందర్భంలో ముంచుకొస్తున్న మతోన్మాద ఫాసిస్టు బిజెపి ని దాని మిత్రపక్షాలను పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు ఓడించాలని ప్రజల పక్షాన ప్రజల గొంతై నిలిచే విప్లవ శక్తులను గెలిపించాలని వారు తెలిపారు.
ఈ సందర్భంగా సిపిపి (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీ ఎనిమిది (8) మందితో ఎన్నుకున్నారు.
ఈ కార్యక్రమంలో నాయకులు కందగట్ల సురేందర్, ఉప్పరబోయిన రామ్మూర్తి, గొగ్గెల పాపారావు, భూక్య కిషన్, మంచినీళ్ల భాస్కర్, ఏ సాంబ, జె గణేష్, మల్లూరి సుగుణ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం .

భారీగా ర్యాలీ నిర్వహించిన నర్సింగ్ కాలేజీ విద్యార్థులు.




సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో గల ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ, ప్రిన్సిపల్ జోష్న, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్యం పట్ల ఎలా కాపాడుకోవాలని వ్యాయామం డైట్ యోగ మెడిటేషన్ అంటే కార్యక్రమాలు ద్వారా ఆరోగ్యం కాపాడుకోవచ్చని, ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకోవాలని ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకూడదని విద్యార్థులు నా ఆరోగ్యం... నా హక్కు... అనే స్లొగన్స్ తోటి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ పీఓ వెంకటేశ్, అధ్యాపకురాలు గౌతమి విద్యార్థులు ఉన్నారు.



సీ కే న్యూస్ :ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు నేదురుమల్లి బంగ్లా నందు మన వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అయినా గా!! శ్రీ. నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గారు లిఎలక్షన్ సంబంధించి సమావేశం ఏర్పాటు చేయడమైనది కావున ఈ లిసమావేశం నకు లిచైర్మన్ ,వైస్ చైర్మన్ లు , అందరు కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, సాయంత్రం 4.30 గంటలకు నేదురుమల్లి బంగ్లాకి రావలసినదిగా కోరుచున్నారు,

ఇట్లు ,
మీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి,
వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి,
వెంకటగిరి

# సింగరేణి శాఖ సి ఎం ఓ ఏ ఐ నూతన కమిటీ ప్రథమ సమావేశం..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07,**ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సహకరిస్తూనే అధికారుల సమస్యల పరిష్కారానికి దశల వారి ఆందోళనలకు సిద్ధం.సమావేశంలో సభ్యుల ఏకగ్రీవ తీర్మానం
కోల్ మైన్స్ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సి ఎం ఓ ఏ ఐ) సింగరేణి శాఖ ప్రథమ సమావేశం ఆదివారం నాడు మణుగూరు ఇల్లందు క్లబ్ లో అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ అధ్యక్షతన జరిగింది, అధ్యక్ష ఉపన్యాసం తో ప్రథమ సమావేశం ప్రారంభమైంది, సింగరేణి లోని అన్ని ఏరియాలకు చెందిన సి ఎం ఓ ఏ ఐ నూతన కమిటీ సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు, గడిచిన సంవత్సరం సింగరేణి సంస్థకు నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించటం పట్ల అధికారులు హర్షం వ్యక్తం చేశారు, సింగరేణి సిఎండి ఎన్ బలరాం (ఐఆర్ఎస్)కి డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు, ఎన్ వి కే శ్రీనివాస్, జి వెంకటేశ్వర్ రెడ్డి కోల్ మూమెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అల్విన్ కు ఈ సందర్భంగా సమావేశంలో మరొక సారి అభినందనలు తెలియజేస్తూ ఉత్పత్తి లక్ష్యాల సాధనలో వారి కృషిని కొని యాడారు, సమిష్టి కృషిలో భాగస్వాములైన సింగరేణి ఉద్యోగులు అందర్నీ, కార్మిక సంఘాల నాయకులను సమావేశంలో అధికారులు అభినందించారు, ఇదే స్ఫూర్తితో 2024-25 వార్షిక ఉత్పత్తి లక్ష్యసాధన 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనలో కూడా సమిష్టి కృషితో రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రతి ఒక్కరు పాటుపడాలని వారు సమావేశంలో ఆకాంక్షించారు, ఉత్పత్తి లక్ష్యసాధనలో అధికారుల పాత్ర కూడా గణనీయమైనదని వారు ప్రశంసించారు,




అదే విధంగా సింగరేణిలో అధికారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు, అధికారుల పదోన్నతుల భర్తీ చేసే విషయంలో జాప్యం, పే ఎనామలి, చిన్న సంఘటనలకు కూడా అధికారులకు ఛార్జిషీట్లు ఇస్తున్న అంశం అధికారుల మానసిక ఒత్తిళ్లు, పని భారం, వీటితోపాటు పలు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో నిశితంగా చర్చించారు, ఈ సమావేశాని కి విశిష్ట అతిథిగా పాల్గొన్న ఏరియా జిఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను సముచిత బాటలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తే తప్పకుండా పరిష్కారం అవుతాయని యాజమాన్యం కూడా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉందని తెలిపారు, ఇటీవలనే సి ఎం ఓ ఏ ఐ సింగరేణి విభాగం ఎన్నికలు జరగటం ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ ఎన్నికల్లో మణుగూరు ఏరియా పీకేఓసి ప్రాజెక్ట్ అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ అధ్యక్షులుగా ఎంపిక కావటం ఎంపికైన నూతన కమిటీ ఇటీవల 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించిన సందర్భంగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం (ఐఆర్ఎస్)ని కలిసి అభినందిం చడం అదే జోష్ తో మణుగూరులో ప్రథమ సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది, ఈ కార్యక్రమంలో సి ఎం ఓ ఏ ఐ ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు , ఉపాధ్యక్షులు పొనుగోటి శ్రీనివాస్, రాజీవ్ కుమార్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ కిరణ్ రాజ్, సిహెచ్ రాజగోపాల్, కోశాధికారులు ఇజ్జగిరి నరేష్, బి రాజగోపాల్ మరియు ఏరియా అధ్యక్షులు కోడి కృష్ణమూర్తి సభ్యులు సీనియర్ పిఓ ఎండి మదార్ సాహెబ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నెత్తురోడుతున్న రహదారులు


- అశోక్ లేలాండ్ వాహనాన్ని ఢీకొట్టిన కారు డ్రైవర్ మృతి



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 07:**కోదాడ కు అతి సమీపంలో ఉన్న కవిత కాలేజ్ దగ్గర సాయంత్రం ఘోర రోడ్ ప్రమాదం జరిగింది.అశోక్ లైలాడ్ వాహనాన్ని డికొన్న లారీ అశోక్ లైలాండ్ డ్రైవర్ అక్కడికి అక్కడే మృతి చెందారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా.

- అందజేసి ఔదార్యం చాటుకున్న సింగరేణి కార్మిక నాయకులు రవూఫ్ కుటుంబ సభ్యులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07,**మణుగూరు ఏరియా సింగరేణి కార్మిక నాయకులు ఓసి-2 ఉద్యోగి షేక్ అబ్దుల్ రవూఫ్ ఏరియా సేవా కార్యదర్శి షాకిరా దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పీ వి కాలనీ వారి నివాస గృహంలో ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగ ముందస్తు వేడుకల నేపథ్యంలో ఏరియాలోని పాతిక నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా మరియు మహిళలకు చీరలు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు, ఈ సందర్భంగా రవూఫ్ మాట్లాడుతూ పేదవాడి ఆకలిని గుర్తించి వారి కడుపునిండే విధంగా సహాయపడమని చెప్పే రంజాన్ పండుగ సందర్భంగా అల్లా దయతో తమ శక్తి మేరకు తమ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏదో ఒక సామాజిక సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం కూడా క్రమం తప్పకుండా పాతిక నిరుపేద ముస్లిం కుటుంబాలకు సంతోషంగా రంజాన్ పండుగ వేడుకలు నిర్వహించుకునేందుకు రంజాన్ తోఫా మరియు చీరలు అందజేసినట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో రవూఫ్ కుటుంబ సభ్యులు షాకిరా, ఆరిఫ్, ఆసిఫ్, ఆఫ్రిన్, గౌసియా, సామాజిక కార్యకర్త నా సర్ పాషా, హబీబ్ నిరుపేద ముస్లింలు పాల్గొన్నారు.

# నల్లగొండ పార్లమెంటు బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి

గిరిజన మోర్చా అసెంబ్లీ ఇన్చార్జి బానోతు బాలు నాయక్

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 07:**నల్లగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని గిరిజన మోర్చా అసెంబ్లీ ఇన్చార్జ్ బానోత్ బాలు నాయక్ అన్నారు భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా నల్లగొండ పార్లమెంట్ ఇన్చార్జి ల సమావేశంలో గిరిజన మోర్చా హుజూర్ నగర్ అసెంబ్లీ ఇన్చార్జీ బానోతు బాలు నాయక్ మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపుకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో గిరిజనుల ఓట్లు దాదాపుగా 3 లక్షల 50వేల ఓట్లు ఉన్నాయి. కావునా మండల స్థాయి, బూత్ సాయి నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాల గురించి త్రిబుల్ తలాక్,370 ఆర్టికల్ రద్దు గురించి ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు ఉన్నాయి. వీటి గురించి వివరంగా చెప్పుకోవడం గడప గడపకు ప్రచారం చేయడం వలన నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపు తధ్యం అన్నారు. అదేవిధంగా రెండు రోజుల్లో అసెంబ్లీ




కన్వీనర్, కో కన్వీనర్, అలాగే గిరిజన మోర్చా మండల కన్వీనర్ కో కన్వీనర్ లను నియమించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా పార్లమెంట్ ఇంచార్జ్ దీలిప్ కుమార్ నాయక్, గోలి మధుసూదన్ రెడ్డి, గిరిజన మోర్చా నల్గొండ జిల్లా అధ్యక్షులు బాలాజీ నాయక్, సూర్య పేట జిల్లా అధ్యక్షుడు సంతోష్ నాయక్, నియోజకవర్గం ఇన్చార్జులు రాజేష్ నాయక్, మల్లేష్ నాయక్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్.....

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ శ్రేణులు జోరుగా ఇంటింటి ప్రచారం..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07,**భద్రాచలం మాజీ గ్రంథాలయ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి నాయకత్వం లో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నటువంటి కోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ భద్రాచల పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భోగాల శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్నటువంటి ప్రజాపాలన లో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని, ఎన్నికల ముందు చెప్పిన విధంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే 6 గ్యారంటీల ను అమలు చేసి తెలంగాణ ప్రజల మన్నులను పొందాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రజల మనిషి మాజీ, మాజీ కేంద్ర మంత్రివర్యులు పోరిక బలరాం నాయక్ని ఆర్థిక మెజార్టీతో గెలిపించు కోవడం ద్వారా కేంద్రం నుంచి కూడా అభివృద్ధిని తీసుకొని వచ్చి నియోజకవర్గాన్ని సర్వనా సుందరంగా అభివృద్ధి చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో ఆయన ప్రజలకు వివరించారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాస మల్ల రాము,అన్నెం రామిరెడ్డి,, తుమ్మల రాణి, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో చేరిన ప్రజాప్రతినిధులు, ప్రజలతో నేతలు.

- కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరిన ఎంపిటీసి గణేష్.
- తాజామాజీ సర్పంచి మంగమ్మతోపాటు మరో 60 కుటుంబాలు సిపిఐలో చేరిక.
- ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి సాధిద్దాం : కూనంనేని.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07,**సుజాతనగర్ మండల పరిధిలోని కోమటిపల్లి ఎంపిటిసి మూడు గణేష్ ఆదివారం కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో సిపిఐలో చేరారు. ఎంపిటిసి గణేష్ తోపాటు కోమటిపల్లి గ్రామానికి చెందిన రాంచందర్, గణేష్ రామచంద్రు, ప్రశాంత్, రాంబాబు, రమేష్, రాజ, భూక్య రాజేష్ హరి, మోహన్, నగేష్, నరేష్, శంకర్ తదితరులు సిపిఐలో చేరినవారిలో ఉన్నారు. గ్రామంలో జరిగిన సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా వీరు పార్టీలో చేరారు. వీరికి కూనంనేని పార్టీ కండువాను కప్పి ప్రాథమిక సభ్యత్వాన్ని అందించారు. సీతంపేట గ్రామంలో జరిగిన పార్టీ పంచాయతీ స్థాయి సమావేశం సందర్భంగా సీతంపేట తాజామాజీ సర్పంచ్ లావుడియా మంగమ్మ, గ్రామస్తులు గోపి, ప్రసాద్ చౌహాన్, రాజీవ్, హీరాలాల్ లక్ష్మి, మంగ్య, ఉపేందర్, శ్రీను, శ్రీదర్, మల్లాచారి, నరసింహా చారి, దండు సురేష్ బొద్దు కేశవరావు, నరిగద్దె నవీన్స్ గడ్డం రాములు తదితరులు సిపిఐలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పార్టీలో చేరిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, నాయకత్వ లక్షనాలు ఉన్న వ్యక్తులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించడం ద్వారా అదేవిదంగా వారి సమస్యలను పరిష్కరించాలని తద్వారా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో తనపై నమ్మకంతోనే ఎమ్మెల్యేగా గెలిపించారని, వారి నమ్మకానికను గుణంగా నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని, ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతానన్నారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కెసాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా నమితి సభ్యులు భూక్య దను, కంచర్ల జమలయ్య, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, ఎంపిటిసి భూక్య పద్మావతి, నాయకులు తాళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## తుక్కుగూడ జన జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు.

- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు మాటలు దెయ్యాలు వేదాలు అల్లినట్లు ఉన్నాయి.
- అశ్వాపురం మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం నిన్న జరిగిన తుక్కుగూడ జన జాతర సభను విజయవంతం చేసిన అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, శ్రేణులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ అశ్వాపురం మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఈ కార్యక్రమంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శబదం చేసిన విధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కరంటే ఒక్కరిని అసెంబ్లీ గేటు తాకానివ్వను అనే మాటను సంపూర్ణం చేస్తూ నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఒక్కగాని ఒక్క ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగానే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తెలం వెంకట్రావు పై అనర్హత వేటు వెయ్యాలని చెప్పడం హాస్యాస్య పదమని, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు మాటలు దెయ్యాలు వేదాలు వల్లినట్టు ఉందని అశ్వాపురం మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఎద్దేవ చేశాడు, ఆనాడు మీరు కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి టిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయినప్పుడు మీకు ఏ పార్టీ అనహారత వేటు వేశారని అసలు మీరు మీపై అనహరత వేటు వేసుకునే దుస్థితికి తీసుకొచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నానని ఎద్దేవ చేశాడు కర్మఫలం ఎప్పటికీ తిరిగి వెంటాడు తుందని ఆనాడు మీరు చేసిన కర్మఫలం నేడు పినపాక ప్రజలు ఆ కర్మ ఫలితాన్ని మీకు రుచి చూపించారని, ఇకనైనా మీ పద్ధతి మార్చు కోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అశ్వాపురం మండల అధ్యక్షుడు హెచ్చరించారు, జన జాతర సభ ఇంతలా సక్సెస్ అయినందుకు ఓర్వలేక ఇలా మాట్లాడడం తగదని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి పై మంత్రులపై ఎమ్మెల్యేలపై నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఇక్కడ ఊరుకోవడానికి ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని కార్యకర్తలు గాని లేరని హెచ్చరించారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్య మంత్రిగా చూడాలి.

జగన్మోహన్ రెడ్డి అభిమానులు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),**వైయస్ జగన్మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్య మంత్రిగా చూడాలని నాగినేని పోలు రెడ్డి పాలెం వైయస్సార్ అభిమానులు జగన్మోహన్ రెడ్డి అభిమానులు ఆదివారం నాగినేని పోలు రెడ్డిపాలెం రామాలయం శ్రీ సీతారామచంద్ర స్వామి దగ్గర నుంచి మొదలుకొని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం వద్దకు వైయస్సార్ జగన్ అభిమానుల జగన్మోహన్ రెడ్డి ని రెండవసారి ముఖ్యమంత్రిగా చూడాలి, అనే నినాదంతో వారు ర్యాలీగా బయలు దేరి 200 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొని, వారితో పాటు పక్కనే ఉన్నటువంటి ఆంధ్రకు చెందిన గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మరియు మిత్రులకు ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన రెడ్డిపాలెం లో ఈ కార్యక్రమంలో చేసినటువంటి మిత్రులందరికీ కూడా ధన్యవాదములు తెలిపారు

# నిత్య కళ్యాణం పచ్చ తోరణం గా కల్పవృక్ష నారసింహుని సన్నిధి........

- ప్రతి నిత్యం భక్తుల రాకతో జనసంద్రంగా మారుతున్న వైనం....




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07,**భద్రాచలం : కల్పవృక్ష నారసింహుని దివ్య సన్నిధి ప్రతి నిత్యం భక్తులరాకతో జన సంద్రాన్ని తలపిస్తున్నది. ఇక్కడ కొలువైన కల్పవృక్ష నారసింహుడు కోరిన కోర్కెలు తీరుస్తున్నాడని, ఇక్కడ ముడుపులు కడితే కోరిన కోర్కెలు తీరడం తో ప్రతి నిత్యం సుదూర ప్రాంతాలనుండి సామాన్య ప్రజానీకం తోపాటు విఐపి లు సైతం స్వామివారిని దర్శించి తరిస్తున్నారు. ఆదివారం డీటిఓ కిషన్ రావు కుటుంబం తో పాటు ఆరవ బెటాలియన్ కమాండెంట్ అంజయ్య కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేయడం జరిగినదని ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నిత్యం భద్రాచలం వచ్చే భక్తులు రామదర్శనం తో పాటు కల్పవృక్ష నారసింహ స్వామి వారిని దర్శిస్తూ తరిస్తున్నారని ఇక్కడ కొలువైన స్వామిని సాక్షాత్తు లక్ష్మీ నారసింహుడే ప్రసాధించాడని అన్నారు. అంతేకాకుండా ఇక్కడ స్వామి వారి దర్శనం చాలా ఆనందంగా ఉన్నదని ఒకేసారి గోమాతను గోవిందున్ని దర్శనం చేసుకునే అదృష్టం మాకు దక్కిందని కలియుగంలో కోరి కొలిస్తే కోర్కెలు తీర్చే భగవంతుడు కల్పవృక్ష నారసింహుడని విని స్వామి వారి దర్శనం కొరకు వచ్చామని డీటిఓ కిషన్ రావు అన్నారు.ఈ కార్యక్రమం లో ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి, డీటిఓ కిషన్ రావు, కమాండెంట్ అంజయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలలు పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలి.

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07,** ఆదివారం పాల్వంచ మండలం తో గూడెం మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రిడ్ నుంచి నీటి సరఫరా, రోజువారి నీటి డిమాండ్ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.నీటి శుద్ధి ప్రక్రియలోని దశలను పరిశీలించారు. వేసవి కాలం ప్రతీ ఇంటికి నల్లానీరు చేరేలా చర్యలు తీసుకోవా లన్నారు. నీటి శుద్ధి కేంద్రాల నుంచి నీరు సరఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే రెండు నెలలు చాలా కీలకమని నీటి సరఫరా లోటుపాట్లు ఉంటే సరిదిద్దు కోవాలని అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ ఏ ఈలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మిషన్ భగీరథ నుంచి నీటి సరఫరా లేని ప్రాంతాలకు స్థానిక వనరులు బావులు, బోర్లు ద్వారా నీళ్లు అందించే చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. వాటర్ ట్యాంక్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి చుట్టూ క్లోరినేషన్ చేయాలని గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న చేతి పంపు, మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలకు మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు నీరు అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్, పాల్వంచ మున్సిపల్ ఇంజనీర్ లు , పాల్వంచ ఎమ్మార్వో, మరియు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలి.

- ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సభ్యులు షేక్ సోందుపాషా.
- పేద ముస్లింలకు రంజాన్ తోఫాలు పంపిణీ.
- రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07,** కరకగూడెం సమాజంలోని పేదలకు సేవ చేయడాన్ని అదృష్టంగా భావిస్తున్నట్లు 'ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్' సభ్యులు, కరకగూడెం గ్రామీణ వైద్యులు షేక్ సోందుపాషా పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం మండల కేంద్రంలోని తన నివాసం లో మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 50 కుటుంబాలకు రంజాన్ పండుగను పురస్కరించుకుని సేమియాలు, పాలు ఇతరత్రా పదార్థాలతో కూడిన రంజాన్ తోపాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముస్లింలు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ అల్లాహ్ కృపకు పాత్రులవుతారని అన్నారు. అంతేకాకుండా పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ తోపాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే ప్రజల అవసరాలను గుర్తించి రానున్న రోజుల్లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుల,పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

- బిఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**సికే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**మల్లాపూర్ డివిజన్ నోమా బస్టాప్ దగ్గర స్వర్గీయ శ్రీమతి ముస్కె సరస్వతి యాదవ్ గార్జ్ఞాపకార్థం ,దాతలు ముస్కె రాజమౌళి యాదవ్ వారి కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన చలివేంద్రం ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ప్రారంబించారు అనంతరం ఎమ్మేల్యే మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని నిత్యం పరిసర ప్రాంతాలనుంచి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని,వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు.చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని, బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ,హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్ ,మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య ,శ్రీనివాస్ రెడ్డి ,నెమలీ రవి ,అల్లాడి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# సాహిత్య పురస్కారం అందుకున్న బండి రాజుల శంకర్.....



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 08:** జిల్లా రచయితల సంఘం,యాదాద్రి భువనగిరి మరియు భువన భారతి, భువనగిరి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన 'శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు-2024 లో భాగంగా ముఖ్య అతిథి,తెలుగు యూనివర్సిటీ పూర్వ ఉప కులపతి చేతుల మీదుగా శ్రీ రామకృష్ణ విద్యాలయం ప్రధాన చార్యులు బండిరాజుల శంకర్ సాహిత్య పురస్కారం అందుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి భువన భారతి అధ్యక్షులు గడ్డం నర్సింహారెడ్డి అధ్యక్షత వహించగా,మధుర కవి డా. కూరెళ్ల విఠలాచార్య, సాహితీవేత్తలు కవులు పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమానికి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డా. పోరెడ్డి రంగయ్య సమన్వయకర్తగా వ్యవహరించారు.

# గృహ నిర్మాణాలకు అనుమతులు తీసుకొని కమర్షియల్ భవన నిర్మాణం చేపడుతున్నారు






**సి కె న్యూస్ ప్రతినిధి** /పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామపంచాయతీ పరిధిలో ఆగని అక్రమ నిర్మాణాలు గ్రామపంచాయతీ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్న బిల్డర్లు దీనివలన గ్రామ పంచాయతీ ఆదాయం కు గండి కొడుతున్న బిల్డర్లు గ్రామపంచాయతీ నుండి నోటీసులు జారీ చేసిన పట్టించుకోని యజమానులు జోరుగా నిర్మాణాలు జి ప్లస్ 2 కు అనుమతి తీసుకొని నాలుగో ఐదు అంతస్తులు నిర్మాణం చేపడుతున్నారు గతంలో స్వయంగా జిల్లా అధికారులు వచ్చి పంచాయతీ అధికారులతో కలిసి అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ఇలాగే నిర్మాణాలు చేపడితే యజమానులపై ప్రభుత్వపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆనాడే చెప్పారు అయినా బిల్డర్లు అలాంటి హెచ్చరికలు బేఖాతరు చేసి యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు బిల్డర్లు మాయమాటలు చెప్పి వినియోగదారులకు అపార్ట్మెంట్లు. అమ్మేస్తున్నారు కొనేముందు ఒకసారి ఆలోచించి వీటికి సరైన పత్రాలు ఉన్నాయా పర్మిషన్ ఉందా అని ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకుని కొనవాల్సిందిగా మనవి ఇలాంటి అక్రమ నిర్మాణాలు ఆపకుంటే గ్రామ పంచాయితీకి భారీగా నష్టం వాటిల్లే అవకాశం ఉందని ప్రజలు కోరుతున్నారు

# ఘనంగా ఈదమ్మ పండుగ ఉత్సవాల వేడుకలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 7.** యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని తుమ్మలగూడెం గ్రామంలో ఇంద్రపాల్ నగర్ లో బోదాసు పోషస్తుల కులదైవము ఈదమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించినారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ బోనాలు సమర్పించి కొబ్బరికాయ కొట్టి వచ్చిన భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలోని బంధువులు ఆడపడుచులు ఈదమ్మ పండుగకు రావడం వలన గ్రామంలో సందడి సంతరించుకుంది ఈ పండుగ తరతరాలుగా వంశస్థులు జరుపుకుంటామని బోదాస్ కుల పెద్దలు ఎల్లయ్య మాట్లాడినారు ఈ కార్యక్రమంలో బోదాసు చిన్న ఎల్లయ్య బోదాసు అంజయ్య బోదాసు యాదగిరి బోదాసు రవి బోదాసు బాబు బోదాసు వెంకటేశం బోదాసు పెద్దిరాజు బోదాసు సత్యనారాయణ. బోదాసు కుల వంశస్థులు పెద్దలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి తెల్లం.

నెరవేరిన పొంగులేటి శపథం బాలసాని.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ జీరో.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీఆర్ఎస్ నుండి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే జెండా మార్చేశారు. బీఆర్ఎస్ నుండి గెలిచిన ఆయన కాంగ్రెస్లో చేరిపోయారు. చాలా కాలంగా బి ఆర్ ఎస్ తో అంటి ముట్టనట్టు ఉన్న తెల్లం గతంలో ఒకసారి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. కొన్ని రోజుల క్రితం ఇల్లందులో మంత్రి తుమ్మల నాగేశ్వరావు నిర్వహించిన మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సమావేశంలో ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు పాల్గొన్నారు. తుక్కుగూడ సభలో కూడా ఆయన పాల్గొన్నారు. ఎట్టకేలకు ఆయన బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గెలిచిన ఏకైక బీఆర్ఎస్ ఎమ్మెల్యేను పార్టీ బీఆర్ఎస్ పార్టీ కాపాడుకోలేక పోయింది. పార్టీలో ఉన్నాయన బయటికి వెళ్లకుండా అధిష్టానం ఏ ప్రయత్నం చేసినట్టు కనిపించడం లేదు. గతంలో బీ ఆర్ ఎస్ టికెట్ తెల్లం కి ఇవ్వద్దని విభేధించి బిఆర్ఎస్ నుండి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కాంగ్రెస్ లో చేరారు. ఇప్పుడు తెల్లం కూడా కాంగ్రెస్ లో చేరటం తో బాలసాని ఇప్పుడేం చేస్తారో వేచి చూడాలి.

# కుటుంబ కలహాల నేపథ్యంలో వ్యక్తి మృతి.



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** కుటుంబ కలహాల నేపథ్యంలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సత్తుపల్లి మండలం ప్రజల గ్రామాల్లో చోటుచేసుకుంది. గ్రామంలోని దేశిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి (45), భార్య వెంకటరమణి, కుమార్తె శరీషలతో కలిసి ప్రధాన రహదారి వెంట కూల్ డ్రింక్ షాప్ నడుపుతుంటాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉరి పెట్టుకోగా గమనించిన కుటుంబ సభ్యులు కిందకు దింపేలోగా మృతిచెందాడు. పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పాలేరు నియోజకర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన






**సికె న్యూస్ ప్రతినిధి,నేలకొండపల్లి / ఖమ్మం రూరల్ :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకర్గంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండలంలోని బోదులబండ, నేలకొండపల్లి గ్రామాల్లో జరిగిన ఉప్పలమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. గువ్వలగూడెం గ్రామంలో వి. అప్పారావు కుమారుని వివాహం ఇటీవల కాగా నూతన దంపతులను ఆశీర్వదించి పట్టువస్త్రాలను కానుకగా అందించారు. ఖమ్మం రూరల్ మండలంలో గుర్రాలపాడులో జరిగిన ఉప్పలమ్మ వేడుకలో, ఎదులాపురం గ్రామంలోని మోసే బెతస్థ స్వస్థత మహాసభలకు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన కీసర ఎంపీపీ ఇందిరా లక్ష్మీ నారాయణ



**సికే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:** తెలంగాణ ఉద్యమ గులాబీ పార్టీకి గడ్డుకాలం నడుస్తునట్లే కనిపిస్తుంది. గులాబీ పార్టీలోని ముఖ్య నేతలు, ప్రజాప్రతినిదులు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. నిన్నమొన్నటి వరకు కారు పార్టీలో చురుకుగా ఉన్న నేతలు, కార్యకర్తలు ఆ పార్టీకి బై బై చెప్పి అధికార కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోతున్నారు. మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో గులాబీ నేత మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చేసిన కార్పొరేట్ రాజకీయాలకు చెక్ పెట్టె దిశగా కాంగ్రెస్ ముఖ్య నేతలు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ వేసిన రాజకీయ మార్పు పాచికలకు నియోజకవర్గములోని మండలాల వారిగా ఒక్కొక్కరు కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులవుతున్నారు. కాంగ్రెస్ గూటికి కీసర ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సూచనల మేరకు కీసర మండల ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణ గౌడ్ తన అనుచర బృందంతో కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. గత వారం క్రితం ఎంపీపీ నివాసంలో కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం జరిగింది. పార్టీలో చేరికపై అల్పాహారంలో భాగంగా ఎంపీపీతో చర్చించారు. చర్చలు సఫలం కావడంతో వారు కారు పార్టీకి వదులుతానని ఆరోజే హామీ ఇచ్చారు. ఈమేరకు ఇచ్చిన మాటకు కట్టుబడి పెద్ద ఎత్తున కీసర మండల ఎంపీపీ కాంగ్రెస్ గూటికి చేరారు. మండల నిధుల కోసం ఓ మహిళ ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణ ఉంది అధికార పార్టీలో ఎంత పోరాటం చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీలో కీసర ఎంపీపీ చేరిక ఇందుకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాత్ర కీలకమైనదని చెపుకోవచ్చు. కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలా కృష్ణ యాదవ్, నాయకులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్, ఈ. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు మల్కాజిగిరిలో పోటీ చేస్తున్నారు - ఎమ్మెల్యే కేవీ వివేకానంద

- కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి ఘోరంగా విఫలమయ్యారు
- జాతీయ పార్టీలతో తెలంగాణకు ప్రయోజనం శూన్యం



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:** బూత్ స్థాయిలో కార్యకర్తలను లోక్ సభ ఎన్నికలకు సమాయత్తం చేయాలి ఎమ్మెల్యే కేవీ వివేకానంద బీఆర్ఎస్ విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించండి దేశంలో అభివృద్ధికి కేరాఫ్ తెలంగాణ –బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో తెలంగాణను కేసిఆర్ విశేష అభివృద్ధి చేశారు ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, కేసిఆర్ కిట్, బస్తీ దావాఖానాలు వంటి పథకాలను అమలు చేసిన ఘనత కేసిఆర్ ది అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. మళ్ళీ మోసపు మాటలు చెప్పి లోక్ సభ ఎన్నికల్లో గెలువాలని చూస్తున్నారు– బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీగా రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యం మల్కాజిగిరికి బీజేపీ అభ్యర్థికి సంబంధం లేదు హుజరాబాద్ లో చెల్లని రూపాయి ఇక్కడ ఎట్లా చెల్లుతుంది – బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తే., ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తా ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కూన పారిజాత, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, సీనియర్ నేత గౌరీ శంకర్, జనరల్ సెక్రెటరీ సత్తిరెడ్డి, యాదవ రెడ్డి, కిషోర్ చారి, సోమేశ్ యాదవ్, బిఆర్ఎస్ నేతలు మహిళా కార్యకర్తలు యువజన నేతలు ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు

## ఓనీల అలంకరణ వేడుకకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 7 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ మండలంలోని నరసింహారావుపేట గ్రామానికి చెందిన శనక్కాయల నరసింహారావు కూతురు ఓణీల అలంకరణ వేడుక కార్యక్రమం ఆదివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కొమ్మినేని వెంకటేశ్వరరావు(కేవీ), గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, పొన్నం కృష్ణయ్య, సూదా నరసింహారావు, గోవిందు శ్రీనివాసరావుట్రాక్టర్, గోవిందు నరసింహారావు, బడ్డీ వెంకటయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ యాకూబ్ పాషా, పులి నరేష్, స్థానికులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరించడం అభినంద నీయం.....

**తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్.........**

**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 08:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో గల సురమాంబ సమేత శ్రీ కంతమహేశ్వర స్వామి వారి దేవస్థానంలో గల వరండాలో గ్రిల్స్ ఏర్పాటుకు ఇదే గ్రామానికి చెందిన గీత కార్మికుడు బైరు వెంకటేష్ గౌడ్,చైతన్య 50 వేల రూపాయల విలువ చేసే గ్రీల్స్ ను ఆదివారం నాడు గౌడ కులస్తుల సంక్షంలో గుడికి అందజేయడం అభినందించ దగ్గ విషయమని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంట మహేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణంలో భాగంగా దేవాలయం చుట్టూ రూపాయలు 50 వేల విలువ చేసే గ్రిల్స్ ను గుడికి అందజేయడం గొప్ప విషయమని గౌడ కులస్తులతో కలిసి అభినందించారు. కార్యక్రమంలో దత్తాయపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు కొండం నాగరాజు గౌడ్, ఉపాధ్యక్షూడు పాల



జమ్మయ గౌడ్,ప్రధాన కార్యదర్శి ఎరుకల స్వామి గౌడ్,గౌడ సంఘం సభ్యులు పాల బాల్ శెట్టి గౌడ్, కొండ%శీ% వెంకటేష్ గౌడ్,పాల నర్సింలు గౌడ్,పాల చంద్రయ్య గౌడ్, కొండ%శీ% బాలయ్య గౌడ్,పాల సత్తయ్య గౌడ్,పాల రమేష్ గౌడ్,పాల హరీష్ గౌడ్ తదితరులు ఉన్నారు..

## ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రులపై DMHO ఉక్కుపాదం

**వరుస సీజ్ లు , షోకాజ్ నోటీసులు...**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** ఖమ్మం పట్టణం లో గల మయూరి మల్టీ స్పెషలిటి ఆసుపత్రి ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి మాలతి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి సైదులు కలసి తమ సిబ్బంది తో ఆకస్మికంగా తనిఖీలు చేసి అలోపతిక చట్ట నిబంధనలు పాటించకుండా, ఆపరేషన్ థియేటర్ నందు ఉపయోగించిన వాయిల్స్, లోడెడ్ సిరంజెస్ ఉంచటం, అన్ని స్పెషలటీస్ కు వక్కటే ఆపరేషన్ తీయేటర్ ఉండటం, వెయిటింగ్ రూమ్ లేకపోవటం, స్త్రీ, పురుషులకు విడిగా టాయిలెట్ సౌకర్యం లేకపోవటం స్టేరిలైషన్ బయట ఉండటం, వ్యాధులు శోకకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేయకపోవడం, అవుట్ పేషెంట్ రిజిస్టర్ సరిగ్గా వ్రాయకపోవట, ఎం టీ పి పర్మిషన్ లేకపోయినా అబార్షన్లు జరుగుతుండడం, ఈ ఎస్ ఐ పర్మిషన్ సర్టిఫికెట్, స్పెషలిటీ సర్వీస్ ల బోర్డు డిస్ప్లే ఉంచకపోవడం లాంటి ని గుర్తించి ఆసుపత్రి నిబంధనలకు విరుద్దంగా నడుపుతున్నట్లు గుర్తించి,



ఆపరేషన్ థియేటర్ ను సీస్ చేసి, పై విషయం లకు వివరణ ఇవ్వమని షో కాజ్ నోటీసు జారీ చేశారు. అల్లోపతి క్ చట్టం నిబంధన లు పాటించక ఆసుపత్రి ని నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమం లో డిప్యూటీ డెమో సాంబశివ రెడ్డి, ఉపేందర్, నజీర్ లు పాల్గొన్నారు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఖమ్మం

## మజీద్ కమిటీ ఆధ్వర్యంలో తరాబీ మౌలి సాబ్, ముజీద్ మౌలి సాబ్ లకు ఘనసన్మానం..



**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 7 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

ముస్లిం సోదరుల పవిత్ర పండుగ అయిన రంజాన్ పర్వదినం నేపథ్యంలో శనివారం రాత్రి తల్లాడ పట్టణంలో ముస్లిం సోదరులు పవిత్రదినం (జాగర) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సదర్ షేక్. మస్తాన్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ ఈసూబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తరాబి మౌలి సాబ్, ముజిద్ మౌలిసాబ్ లకు ఘన సన్మానం నిర్వహించారు. తొలుత ముస్లిం సోదరులందరూ ఐక్యతగా ఉండి జాగారం చేస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తరాబీలు ప్రత్యేక పాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు నిజాం, యాకూబ్, లాల్మియా, బడేమియా, కాజా, మున్నా, నాగుల్ మీరా, పాషా, అజిత్, నాయర్ సదర్ షేక్ మెహరాజ్, ముస్లిం మత పెద్దలు అక్బర్, జానీ, సలీం, మున్నా, అన్వర్ నాగుల్ మీరా, బాజీ, సైదా, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అడవి ప్రాంతంలో ఆరుగురు వేటగాళ్ళను పట్టుకున్న అటవి శాఖ అధికారులు..





**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 7 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** ఖమ్మం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు అడవి ప్రాంతాల్లో ఆరుగురు వేటగాళ్ళను అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. అటవీ జంతువులను వేటాడుతుండగా అధికారులు పట్టుకున్నారు . వారి వద్ద నుండి మారనాయుధాలు, కారు, అరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు తరలించనున్నట్లు జిల్లా ఫారెస్ట్ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ తెలిపారు.

## మూర్తిగారి జనార్ధన్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శం

- కొడారి వెంకటేష్. సామాజిక కార్యకర్త



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 08:** ఏదీ గుడ్డిగా నమ్మకుండా, దాన్ని అధ్యయనం చేసి, తెలుసుకొని ఆచరించాలనే మూర్తిగారి జనార్ధన్ ఆలోచన నేటి యువతకు ఆదర్శం కావాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. ఆదివారం స్థానిక రెడ్డివాడలోని మూర్తిగారి జనార్ధన్ గృహములో జరిగిన మూర్తి గారి జనార్ధన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ మూర్తి గారి జనార్ధన్ అనేక సంస్థలకు చెందిన పుస్తకాలను , సాహిత్యాన్ని అధ్యయనం చేసి అందులోని విజ్ఞానాన్ని, హేతువాద దృక్పథం మరియు మానవత్వాన్ని కవితలుగా, శీర్షికలుగా, వ్యాసాలుగా వ్రాసి పత్రికలకు పంపిచేవారని ఆయన అన్నారు. మూర్తి గారి జనార్ధన్ తన జీవితాంతం వందలాది పుస్తకాలు అధ్యయనం చేసారని ఆయన గుర్తుచేశారు. మూర్తి గారి జనార్ధన్ ఆశయాలు చాలా గొప్పవని, వాటిని నేటి తరం తప్పక ఆచరించాలని ఆయన కోరారు. జనార్ధన్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు శ్రీనివాసాచార్యులు, జిట్టా భాస్కర్ రెడ్డి, షేక్ హమీద్ పాషా, బోగ మల్లేష్ మూర్తి గారి జనార్ధన్ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## దౌర్జన్యంగాఆర్ బి ఓ ప్లాంట్ ప్రహరీ గోడ కూల్చివేత

**అడ్డుకున్న సిబ్బంది పై అనుచరులతో దాడి**



**సికే న్యూస్ అడ్డగూడూర్ ప్రతినిధి(రాజు):ఏప్రిల్07:** అడ్డగూడూరు మండలం కంచనపల్లి పరిధిలోని ఇమ్మడి ఆర్ బి ప్లాంట్ కు సంబందించిన సర్వే నెంబర్ 195/2 లో గల తనకున్న 1.36గుంటల భూమికి సుమారు ఇరవై లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీగోడను కంచనపల్లి గ్రామానికి చెందిన చెడె చంద్రయ్య తన అనుచరులతో కలిసి జె సి బి తో అర్ధరాత్రి కూల్చారని ప్రముఖ వ్యాపారవెత్త ఆర్.బి.ఓ ప్లాంట్ యజమాని ఇమ్మడి సోమనర్సయ్య విలేకరుల సమావేశంలో తెలిపారు ఇటీవలే ఫోన్ చేసి యాభై లక్షలు ఇస్తే ఎం లేదు లేకుంటే ప్లాంట్ ఎలా నడిపిస్తావో చూస్తా అని బెదిరించిన కొన్ని రోజులు గడవకుండానే అర్ధరాత్రి వచ్చి ప్రహరీ గోడను కూల్చాడని అడ్డుకున్న సెక్యూరిటీ గార్డ్ పై దాడి చేసి చేతులు కట్టేసి బీత వాహ వాతావరణం సృష్టించి ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేసాడన్నారు గతంలో సర్వే నెంబర్ 487లో గల అసైండ్ భూములను తన కుటుంబ సభ్యులపై పట్ట,ప్రభుత్వ భూములను తన బీనామిలకు పట్టా చేసి అసలు రైతులను ఇబ్బందులకు గురించేస్తున్నాడని గతంలో కూడ ఆరోపణలు ఉండడం కొసమేరుపు నూట యాభై కుటుంబాలకు నా కంపెనీ ఉపాధి కల్పిస్తున్నా తన పై ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న చెడె చంద్రయ్య తన అనుచరులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్థానిక అడ్డగూడూర్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసానని తెలిపారు

ఈ దాడిలో చిప్పలపల్లి మొగులయ్య బెల్లి వెంకన్న భాషబోయిన లింగయ్య ఎల్లముల వీరమళ్ళు నారబోయిన కిష్టయ్య ఎస్ కె జహంగీర్ పాల్గొన్నారని తెలిపారు

## టీడీపీలో చేరికలు

**07ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)** ఆదివారం సాయంత్రం ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయం నందు 49వ డివిజన్ కు చెందిన వైసీపీ నాయకులు రమణబోయిన శ్రీను, చీరబోయిన రవణయ్య,యారం బండయ్య, మేకల జగదీష్, మల్లెబోయిన హరీష్, బుర్రా పవన్ కళ్యాణ్, ఆవుల శ్రీహరి గార్లు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్దన్ రావు ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరడం జరిగినది, వారితో పాటు వారి కుటుంబ సభ్యులు మరియు అనుచరులు సుమారుగా 65 మందికీ జనార్దన్ గారు కండవాలు కప్పి స్వాగతం పలకడం జరిగినది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బైరుపనేని శ్రీను, పునుగుపాటి వెంకటేశ్వర్లు,పెళ్లప్రోలు బ్రహ్మానందం, యమల బాలకృష్ణ,గోళ్ళ వెంకటేశ్వర్లు,నాయకులు మరియు కార్యకర్తలు



పాల్గొన్నడం జరిగినది.

# జేబు దొంగల్లా కాంగ్రెస్ దుర్మార్గపు పాలన కొనసాగుతోంది

- మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు
- మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, గాదరి కిశోర్ కుమార్



**సీకే న్యూస్ :** తెలంగాణ భవన్ లో మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి వారి వెంట మాజీ ఎమ్మెల్యే శ్రీ డా.గాదరి కిశోర్ కుమార్ , రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కమిటీ మాజీ సభ్యులు ఒంటెద్దు నరసింహ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతు....జేబు దొంగల్లా కాంగ్రెస్ దుర్మార్గపు పాలన కొనసాగుతోంది.ఆరు గ్యారంటీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ వేదికగా కాంగ్రెస్ నేతలు మరో మోసానికి తెరలేపారని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నీటిమూటలని తేలిపోయిందన్నారు. కర్ణాటక, తెలంగాణలో చేసినట్టే ప్రజలందరికీ కాంగ్రెస్ దోఖా ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మార్పు కొత్తగా ఉంటుందని ప్రజలు భ్రమ పడ్డారని 2014కు ముందు దుస్థితి వస్తుందని వాళ్లు అనుకోలేదని జగదీశ్ రెడ్డి అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని ఇవ్వలేదని మండిపడ్డారు. ఇప్పుడు మహిళలకు ఏడాదికి లక్ష ఇస్తామని మళ్లీ హామీ ఇస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నుంచి చేరిన వారిని పక్కన పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు నీతులు చెబుతున్నారని ఎద్దేవాచేశారు. రాహుల్‌గాంధీకి చిత్తశుద్ధి ఉంటే ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించాలని సూచించారు. బీఆర్ఎస్ నుంచి చేరిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని సవాలు విసిరారు.రైతుబంధు అడ్డుకోబోమని కేసీఆర్ చెప్పారని జగదీశ్ రెడ్డి అన్నారు. రైతుబంధు ఇవ్వకుండా ప్రభుత్వాన్ని ఎవరూ అడ్డుకోరని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే ముఖ్యమని కేసీఆర్ చెప్పారని అన్నారు. కేసీఆర్ వస్తుంటే కాంగ్రెస్ నేతలకు లాగులు తడిసినయ్ అని అన్నారు. అందుకే కేసీఆర్ వస్తున్నారని ప్రాజెక్టుల నుంచి నీళ్లు వదిలారని అన్నారు. లేవన్న నీళ్లు ఎట్ల వచ్చినయ్.. పనిచేయవన్న మోటార్లు ఎట్ల నడిచినయ్ అని ప్రశ్నించారు. పంటలు ఎండిన తర్వాత నీళ్లిస్తుంటే రైతులు నవ్వుకుంటున్నారని అన్నారు. ముందే నీళ్లు వదిలి ఉంటే పంటలకు నష్టం జరిగేది కాదని అభిప్రాయపడ్డారు. వ్యవసాయాన్ని నిలబెట్టేందుకు కేసీఆర్ రేయింబవళ్లు కష్టపడ్డారని చెప్పారు. పదేండ్లు కష్టపడి వ్యవసాయాన్ని కేసీఆర్ నిలబెడితే.. మూడు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు. సాగర్‌లో నీటిమట్టం ఇంతకంటే తక్కువ ఉన్నప్పుడు కూడా నీళ్లు ఇచ్చామని చెప్పారు. వంద రోజుల్లో రాష్ట్రంలో వసూళ్లు చేసి ఢిల్లీకి కప్పం కడుతున్నారని విమర్శించారు. కుర్చీని కాపాడుకునేందుకు మంత్రులు కష్టపడుతున్నారని ఎద్దేవా చేశారు. మిల్లర్లు, క్రషర్ యజమానులు, కాంట్రాక్టర్ల దగ్గర వసూళ్లకు కష్టపడుతున్నారని అన్నారు. మిల్లర్ల దయాదాక్షిణ్యాలపై రైతులను వదిలేశారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక ఉన్న ధర పోయిందని రైతులు బాధపడుతున్నారని అన్నారు. నిన్న తుక్కుగూడలో జరిగిన సభలో కాంగ్రెస్ నేతల మాటల్లో రైతుల ప్రస్తావనే లేదని మండిపడ్డారు. మంత్రులకు ఐపీఎల్ చూడటానికి ఉన్న ప్రాధాన్యం రైతులపై లేదని అన్నారు. జేబు దొంగలు, పగటి దొంగల్లా కాంగ్రెస్ దుర్మార్గపు పాలన ఉందని మండిపడ్డారు. 2014 కంటే ముందు ఉన్న ఆరాచకాలు అన్నీ మళ్లీ మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాట్లాడితే కేసులు పెడతాం.. జైలులో పెడతామని కాంగ్రెస్ నేతలు ఉడత ఊపులకు పోతున్నారని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏనాడైనా ఇలా కేసులు పెడతామని బెదిరించారా? అని ప్రశ్నించారు.ఎండిన పంటలకు తక్షణమే ఎకరానికి 25వేల చొప్పున పరిహారం అందించాలని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. అన్ని పంటలకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని సూచించారు. రైతులకు వెంటనే రూ.2లక్షలు రుణమాఫీ చేయాలన్నారు. రైతుల జోలికి వెళ్లొద్దని బ్యాంకులకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1998-1999



**సీకే న్యూస్ :** SSC 1998-1999 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం. ఉపాధ్యాయులు శ్రీనివాస్, మధుసూదన్, మోహన్, సాదిక్ మురళి కమలాకర్. విద్యార్థులు నాగేష్, కృష్ణ,అబ్బయ్య,వెంకన్న, యాకయ్య, చారీ, కిషన్, రత్నాకర్, సంతోష్, కమలాకర్, కల్పనా, జయ, జ్యోతిర్మయి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎండి జహంగీర్ ని అత్యధిక మెజారీతో గెలిపించాలి

- సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



**చౌటుప్పల్. సీకే న్యూస్ :** రానున్న పార్లమెంటు ఎన్నికలలో సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు .భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చౌటుప్పల మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశంను ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం అధ్యక్షులు ఎండి పాషా అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పాల్గొని మాట్లాడుతూ... భువనగిరి పార్లమెంటు సిపిఎం పార్టీ అభ్యర్థిగా కామ్రేడ్ ఎండి జహంగీర్ ని గెలిపించాలని కోరారు. అదేవిధంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత రెండు సార్లు అధికారంలో ఉండి ఎన్నికల్లో ప్రకటించిన వాగ్దానాలను అమలు చేయక రైతాంగంపై నల్ల చట్టాలు తీసుకొచ్చి వందలాదిమంది రైతుల చావులకు కారణమయ్యారని అన్నారు. అదేవిధంగా ప్రతిపక్ష పార్టీలపై ఈడి దాడులు, సిబిఐ దాడులు నిర్వహిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అవినీతిపరులు బిజెపి పార్టీలో చేరంగనే వారిని నీతిపరులుగా ప్రకటిస్తూ ఎన్నికల్లో ఎలక్ట్రోల్ బాండ్ల పేరుతో వేలకోట్ల రూపాయల ధనాన్ని అవినీతిపరుల నుండి తీసుకొని ఎన్నికల ముందు నల్లధనాన్ని బయటకు తీస్తానని ప్రతి ఒక్కరి ఖాతాలో పదిహేను లక్షల రూపాయలు జమ చేస్తామని వాగ్దానాలు గుప్పించిన బిజెపి మతోన్మాదం పేరుతో దేశ ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నరసింహ ,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవ్వారి రామేశ్వరి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్ కుమార్ పార్టీ మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల ధర్మయ్య, నాయకులు బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీనివాస్,గోశిక కరుణాకర్, బొడ్డు రాజు గౌడ్, నెల్లికంటి నరసింహ, బాతరాజు దశరథ బొమ్మ కంటి కృష్ణ చంద్రయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక వినోదం





**శ్రీరంగాపూర్: సికే న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలంలోని జానంపేట గ్రామంలో వీరబ్రహ్మేంద్ర స్వామి నాటకం ప్రదర్శన చేయడం ద్వారా
వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి బ్రహ్మంగారి నాటకం ప్రదర్శన చేసినందున ఆయన పెద్ద మనసుతో 20000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది జానంపేట కాంగ్రెస్ నాయకులు చేతుల మీదుగా అందించడం జరిగింది అందుకు మెగా రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపిన బ్రహ్మంగారి పాత్రధారులు మరియు గ్రామ ప్రజలు ఇట్టి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి ఉమర్ ఫారూఖ్ %ూ%. నరసింహ యాదవ్ సింగల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పి రాజు యాదవ్ మరియు పి శాంతయ్య యాదవ్ యువజన నాయకులు పాల్గొనడం జరిగింది

## నల్లగండ్ల శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి కళ్యాణ వేడుకలలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నేతలు



**(శేరిలింగంపల్లి సికే న్యూస్ :** శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ దంపతుల చే నల్లగండ్ల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం లోకన్నుల పండుగ గా జరిగిన మల్లన్న కళ్యాణోత్సవంలో మియాపూర్ డివిజన్ కి చెందిన ప్రముఖ నాయకులు వీరమల్ల వీరేందర్ గౌడ్, ఎం. తిరుపతి, దోర్నాల రవి కుమార్ గౌడ్, ఎ. శంకర్ గౌడ్, రాము, రామచందర్ గౌడ్ లు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 50 లక్షలతో గిరిజన భవనాలు నిర్మించాము

- టీడీపీ రాష్ట్ర ఉపాధక్షులు దామచర్ల జనార్ధన్

**07 ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )** రాష్ట్రంలో 50లక్షలతో గిరిజన భవనాలు టీడీపీ ప్రభుత్వం లో నిర్మించామని దామచర్ల జనార్ధన్ అన్నారుఆదివారం ఉదయం ఒంగోలు నగరంలోని అష్టోనా ఫంక్షన్ హాల్ నందు ఒంగోలు నియోజకవర్గం లోని టీడీపీ గిరిజన సోదరలు ఏర్పాటు చేసిన సమావేశం లో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ, జనసేన మరియు బీజేపీ పార్టీల ఉమ్మడి ఏమ్మెల్యే అభ్యర్థి శ్రీ దామచర్ల జనార్ధన్ రావు పాల్గొన్నడం జరిగినది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ నగరంలో 50 లక్షలతో గిరిజన భవనం నిర్మిచడం జరిగినది,%చీూణఖీ, చీూఖఖీ% నుండి వందల ముందికి సబ్బిడిలో లోన్లు ఇచ్చాం ఈరోజు ఒక్క లోను ఐనా ఇచ్చారా ఈ వైసీపీ ప్రభుత్వం లో,అని అడుగుతున్నా అని అన్నారు గిరిజనులకు పెళ్ళికానుక ద్వారా50 వేలు నిబంధనలు లేకుండా ఇచ్చాం ఈరోజు ఆ పథకం రద్దు చేశారు.భూమి కొనుగోలు పథకం ద్వారా గిరజనలకు భూమి కొని ఇచ్చాం ఈరోజు ఆ పథకాన్ని కూడా రద్దు చేయడం జరిగినది.అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా ఉచితంగా గ్రూప్ -1, సివిల్స్ కోచింగ్ ఇచ్చామన్నారు టీడీపీ ప్రభుత్వం లో , విదేశి విద్య ద్వారా గిరజలను ఉన్నత విద్య చదివించాం టీడీపీ ప్రభుత్వం లో ఈరోజు ఆ పథకం కూడా రద్దు చేసింది ఈ వైసీపీ ప్రభుత్వం.గిరిజనులకు 100 యూనిట్లు ఉచత విద్యుత్ ఇచ్చా%శీ% ఈరోజు అది రద్దు చేసారు. మీ అందరకీ నేను ఒక్కటి చెబుతున్నా మీకు సంబంధించి మీ పథకాలు అన్ని మా ప్రభుత్వంలో మరలా తీసుకొచ్చి ప్రతి ఒరిజినల్కు అందజేస్తామని సందర్భంగా తెలియజేశారు.తదుపరి ఒంగోలు నగరంలో జయప్రకాశ్ కాలనీ నుండి సుమారు 50 మంది గిరిజనలు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు దారు న



## సంక్షేమ పాలన అందించాలంటే మళ్ళీ సీఎం గా జగనన్న రావాలి.





**ఎమ్మిగనూరు సీకే న్యూస్ :** ఎమ్మిగనూరు నియోజక వర్గం,నందవరం మండలం లోని రాయచోటి గ్రామంలో వైసీపీ యువ నాయకులు బుట్టా ప్రతుల్ స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం గడపగడపకు తిరుగుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా వైకాపా తరుపున పోటీ చేస్తున్న తల్లి బుట్టా రేణుక ను గెలిపించాలని ఓటర్లను కోరారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు సంక్షేమ పాలన మళ్ళీ కావాలంటే జగనన్న మళ్ళీ సీఎం గా జగన్మోహన్ రెడ్డి రావాలని,
ఎమ్మిగనూరు నియోజక వర్గ అభివృద్ధి కావాలంటే
ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా వైకాపా తరుపున పోటీ చేస్తున్న తన తల్లి బుట్టా రేణుక ను గెలిపించాలని వైసీపీ యువ నాయకులు బుట్టా ప్రతుల్ ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు శివారెడ్డి గౌడ్,నియోజకవర్గ వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులు ముగతి విరుపాక్షి రెడ్డి,మండల వైసీపీ జేసియస్ కన్వీనర్ చాంద్ భాషా,రమేషప్ప గౌడ్,సోమలగూడూరు వెంకటేశ్వర రెడ్డి,గురజాల సర్పంచ్ వీరస్వామి,నరసింహ రెడ్డి,రామచంద్ర, జాను, లింగన్న,దానమయ్యా,హనుమంతు,పోనకలదీన్నే సర్పంచ్ నాగరాజు,మిట్టసోమపురం తాయప్ప, రాయచోటి నరసింహా రెడ్డి,బీరప్ప,ప్రభాకర్, రంగన్న,లక్ష్మన్న,వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్,తిరుపతి రవీందర్



**చౌటుప్పల్. సీకే న్యూస్ :** భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆర్టిఐ డిపార్ట్మెంట్ అధ్యక్షులు తూర్పునూరు శ్రీకాంత్ గౌడ్,టిపిసిసి ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు తిరుపతి రవీందర్ లు ఆదివారం వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో యువజన కాంగ్రెస్ కీలకంగా పనిచేసి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని తెలిపారు.



నేహా మాలిక్ పెయింటింగ్ లాంటి పోర్ట్రెయిట్స్

# మహేష్ బాబు నికర ఆస్తుల విలువ?



'గుంటూరు కారం' తర్వాత సూపర్ స్టార్ మహేష్ బాబు %యా% రాజమౌళి చిత్రం కోసం ముందస్తు ప్రిపరేషన్ సాగిస్తున్న సంగతి తెలిసిందే. ఆగస్టులో ఈ సినిమా ప్రారంభం కానుంది. దీని కోసం అతడు దాదాపు 125 కోట్లు వసూలు చేస్తున్నట్లు కథనాలొస్తున్నాయి. ఆసక్తికరమైన విషయమేమిటంటే మహేష్ నటించిన మొదటి చిత్రం 'రాజకుమారుడు'కి కేవలం 75 లక్షలు మాత్రమే పారితోషికంగా అందుకున్నాడు. టాలీవుడ్ లో అగ్ర హీరో హెూదాను అందుకుని, కెరీర్ లో కొన్ని బ్లాక్ బస్టర్ విజయాలతో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహేష్ ప్రపంచవ్యాప్తంగా అసాధారణ ఫ్యాన్ ఫాలోయింగ్ ని ఆస్వాధిస్తున్నాడు. 1999లో రాజకుమారుడు సినిమాతో అరంగేట్రం చేసి ఓవర్ నైట్ స్టార్ గా ఖ్యాతిని పొందిన మహేష్ ఆ తర్వాత కొన్ని వరుస ఫ్లాపులను చూసాడు. మళ్లీ పోకిరి, మురారి, ఒక్కడు లాంటి కమర్షియల్ హిట్ చిత్రాలతో అతడు అసాధారణ స్టార్ డమ్ ని సొంతం చేసుకున్నాడు. భరత్ అనే నేను, మహర్షి, సరిలేరు నీకెవ్వరు, గుంటూరు కారం ఇటీవల మహేష్ నటించిన సినిమాలు. ఇవన్నీ అతడికి విజయాల్ని అందించాయి.

అయితే రెండు దశాబ్ధాలు పైగా సాగించిన కెరీర్ లో మహేష్ ఎంత ఆస్తిని కూడగట్టాడు? అంటే దానికి తాజాగా సమాచారం లభించింది. మహేష్ ఒక్కో సినిమాకి 30 కోట్లు పైగా పారితోషికం అందుకుంటున్నాడు. ఇటీవల ఆల్మోస్ట్ పారితోషికం డబుల్ చేసాడు. వాణిజ్య ప్రకటనల రూపంలోను అతడు కోట్లాది రూపాయల కాంట్రాక్టులను కుదుర్చుకుంటున్నాడు. 23 ఏళ్ల సుదీర్ఘ కెరీర్ లో మహేష్ బాబు ప్రస్తుతం దాదాపు 300 కోట్ల నికర ఆస్తులను కలిగి ఉన్నాడని అంచనా. ఇది 2005లో అతని ఆస్తి విలువతో పోలిస్తే నేటి నికర ఆస్తి విలువ 4900 శాతానికి పెరిగిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. తన కుటుంబం నుండి దాదాపు 48 కోట్లను వారసత్వంగా పొందాడు. 2005లో త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన 'అతడు' ఫ్లాప్ అయినా ఈ చిత్రం కోసం 5 కోట్లు అందుకున్నాడని టాక్ ఉంది. అప్పటికి అతడు స్వయంగా సంపాదించిన సంపదల నికర విలువ సుమారు 6 – 8 కోట్లుగా ఉందని కథనాలొచ్చాయి. లైఫ్ స్టైల్ ఆసియా ప్రకారం గడిచిన 18 సంవత్సరాలలో 4900 శాతం పెరిగింది. ప్రస్తుతం మహేష్ ఆస్తుల విలువ 300 కోట్లు. మహేష్ కి హైదరాబాద్ ఫిలింనగర్‌లో విశాలమైన బంగ్లా ఉంది. దాని విలువ దాదాపు 30 కోట్లు. అతడికి బెంగళూరులోను మరో బంగ్లా ఉంది. ముంబైలోను ఆస్తులున్నాయని కథనాలున్నాయి. అత్యంత విలువైన ప్రైవేట్ జెట్ .. విలాసవంతమైన వానిటీ వ్యాన్.. ఖరీదైన కార్లను కలిగి ఉన్నాడు. మహేష్ తన భార్య నమ్రతా శిరోద్కర్ పేరు మీద %ూచీ% రెస్టారెంట్ అనే రెస్టారెంట్ చైన్‌ను కూడా రన్ చేస్తున్నారు. ఇకపోతే మహేష్ కి వారసత్వంగా వచ్చే ఆస్తులు వేరు. తండ్రి నుంచి అతడికి కొన్ని ఆస్తులు వచ్చాయి. అలాగే ఏఎంబీ మాల్ పేరుతో మల్టీప్లెక్స్ రంగంలోను మహేష్ రాణిస్తున్నాడు. థియేట్రికల్ చైన్ వ్యాపారం నుంచి కూడా భారీగా ఆదాయం ఆర్జిస్తున్నాడు.

మహేష్ బాబు వార్షిక ఆదాయం ప్రాజెక్ట్‌లను బట్టి సంవత్సరానికి దాదాపు 120 – 150 కోట్లు సంపాదిస్తాడు. ఇటీవల విడుదలైన గుంటూరు కారం కోసం దాదాపు 75 కోట్లు వసూలు చేశాడు. 2020లో అతడి నికర ఆస్తి విలువ 220 కోట్లు ఉంటుందని అంచనా. 2015లో ఆయన ఆస్తుల విలువ 90 కోట్లు. 2010లో దాదాపు 50 కోట్లు. 2005లో 6 కోట్లుగా ఉన్న సంపాదన.. అప్పటి నుంచి 2023 నాటికి 300 కోట్లకు చేరిందని చెబుతున్నారు. తదుపరి రాజమౌళితో భారీ చిత్రంలో నటిస్తున్న మహేష్ కి 125 కోట్ల పారితోషికం అందుతుందని ప్రచారం సాగుతోంది. అంటే 2024–25 నాటికి 400 కోట్లు అంతకుమించిన నికర విలువ అతడి సొంతమవుతుంది.



రుహీ సింగ్ అప్రయత్నంగా ఆరాధించే లుక్

# యోధ.. 1+1 ఆఫర్ వర్కౌట్ అయ్యేనా?



బాలీవుడ్ స్టార్స్ సిద్ధార్థ్ మల్హోత్రా, దిశా పటానీ, టాలీవుడ్ బ్యూటీ రాశీ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటించిన హిందీ చిత్రం 'యోధ'. కొత్త దర్శకులు సాగర్ ఆంబ్రే, పుష్కర్ ఓఝా సంయక్తంగా ఈ సినిమాకి దర్శకత్వం వహించారు. ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్ నిర్మించారు. శుక్రవారం (మార్చి 15) థియేటర్లలోకి వచ్చిన ఈ యాక్షన్ మూవీకి ఆడియన్స్ నుంచి మిశ్రమ స్పందన లభిస్తోంది. బాలీవుడ్ క్రిటిక్స్ పాజిటివ్ రివ్యూలు ఇచ్చినా, బాక్సాఫీస్ కలెక్షన్స్ మాత్రం చాలా తక్కువగా ఉన్నాయి.

'యోధ' కథేంటంటే: తండ్రి స్ఫూర్తితో యోధా టాస్క్‌ఫోర్స్‌లో కమాండోగా చేరిన అరుణ్ కటియాల్ (సిద్ధార్థ్ మల్హోత్రా) దూకుడుగా మనస్తత్వం కలిగిన వ్యక్తి. ఆపరేషన్స్‌లో పాల్గొనే క్రమంలో కొన్నిసార్లు నిబంధనల్ని కూడా అతిక్రమిస్తుంటాడు. సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగి.అయిన అతని భార్య ప్రియంవద కటియాల్ (రాశీఖన్నా)తో కలిసి హ్యాపీగా జీవనం సాగిస్తుంటాడు. అయితే అరుణ్ చేపట్టిన ఓ మిషన్ ఫెయిల్ అవ్వడంతో ఉగ్రవాదుల చేతుల్లో ఒక సైంటిస్ట్ హత్యకి గురవుతాడు. దీంతో అరుణ్ ఆ పదవిని వదిలి ఎయిర్ కమాండోగా దిల్లీ నుంచి లండన్ వెళ్లే విమానంలో ప్రయాణం చేస్తాడు. అరుణ్ ని వాడుకొని భారత ప్రభుత్వం దగ్గర డిమాండ్లు తీర్చుకోవాలని ప్లాన్ చేసుకున్న టెర్రరిస్టులు, ఆ ఫ్లైట్ ని హైజాక్ చేస్తారు. ఆ తర్వాత ఏం జరిగింది? టెర్రరిస్టుల ప్లాన్ ని అరుణ్ ఎలా ఛేదించాడు? వారి కుట్రలని ఎలా తిప్పికొట్టాడు? అనేదే ఈ సినిమా కథ.

విమానాల హైజాక్ నేపథ్యంలో ఇప్పటికే బోలెడన్ని సినిమాలు వచ్చాయి. తెలుగులో అక్కినేని నాగార్జున హీరోగా 'ఆకాశ వీధిలో', 'గగనం' లాంటి సినిమాలు ఇదే బ్యాక్ డ్రాప్ లో రూపొందాయి. ఇప్పుడు అదే ఫ్లైట్ హైజాక్ కథాశంతో.. కొన్ని మలుపులు, విభిన్నమైన యాక్షన్ సన్నివేశాలతో 'యోధ' సినిమా తెరకెక్కింది. చెప్పుకోడానికి ఏమాత్రం కొత్తదనం లేని ఈ కథలో.. ఏరియల్ వ్యూతో కూడిన సీన్స్, ఫ్లైట్ లో ఫైట్ సీన్స్, ట్విస్టులు ఆకట్టుకుంటున్నాయి. డైలాగ్స్ మెప్పిస్తాయి. కాకపోతే సన్నివేశాలన్నీ ముందే ఊహించే విధంగా ఉండటంతో ఆడియన్స్ ను థ్రిల్ కు గురిచేయడం లేదు. విమానంలో ఉన్న ఉగ్రవాదులు ఎవరనేది తెలిసినప్పటి నుంచి పెద్దగా ఆసక్తిని కలిగించే సన్నివేశాలేవీ లేకపోవడం మైనస్ గా చెబుతున్నారు.

'షేర్‌షా' తర్వాత సిద్ధార్థ్ మల్హోత్రా 'యోధ' సినిమా ద్వారా మరోసారి తనలోని యాక్షన్ కోణాన్ని చూపించారు. రాశీ ఖన్నా ప్రాధాన్యమున్న పాత్రలో నటించినప్పటికీ, సిద్ధార్థ్ తో ఆమె ట్రాక్ రొటీన్ గా సాగింది. కల్కి భామ దిశా పటాని స్పెషల్ యాక్షన్ రోల్ లో సర్ప్రైజ్ చేసింది. ఇందులో రోనిత్ రాయ్, తనూజ్ విర్వానీ, సన్నీ హిందూజా తదితరులు ఇతర పాత్రలు పోషించారు. ఓవరాల్ గా దర్శక ద్వయం సాగర్ ఆంబ్రే, పుష్కర్ ఓఝా ట్విస్టులతో కూడిన కథనం రాసుకున్నప్పటికీ, కొత్తదనాన్ని పంచడంలో విఫలం అయినట్లుగా ప్రేక్షకులు తీర్మానించారు.

'యోధ' టాక్ కు తగ్గట్టుగానే బాక్సాఫీస్ వసూళ్లు ఉన్నాయి. ఫస్ట్ డే రూ. 4.25 కోట్లు కలెక్షన్స్ రాబడినట్లుగా ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. దీంతో రెండో రోజు నుంచి జనాలను థియేటర్లకు రప్పించడానికి వన్ ప్లస్ వన్ టికెట్ల ఆఫర్ పెట్టాల్సి వచ్చింది. అయినప్పటికీ ఈ వీకెండ్ లో 'షైతాన్' నుంచి పోటీ ఎదుర్కోవాల్సి వస్తోంది. అజయ్ దేవగన్, జ్యోతిక, ఆర్ మాధవన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ హారర్ థ్రిల్లర్ టాక్ తో సంబంధం లేకుండా వసూళ్ళు సాధిస్తోంది. ఆదివారం నాటికి 100 కోట్ల మార్క్ టచ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు 'యోధ' సినిమాకి అర్బన్ ఏరియాల్లో శనివారం ఈవెనింగ్ షోల నుంచి ఫుట్ ఫాల్స్ పెరిగినట్లుగా తెలుస్తోంది. మరి బాక్సాఫీస్ వద్ద ఫస్ట్ వీకెండ్ లో ఏ మేరకు కలెక్ట్ చేస్తుందో చూడాలి.